The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు దక్కన్

~~౧౦౭౫౭౮~~ ౧౦౩౩౨౩ Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం॥ ఆషాఢ బ॥ ౧౩ శనివారము 30-7-32 { సంచిక ౫౯

వార్తాపత్రికలు—ప్రకటనలు

[సత్యాన్వేషి]

ఒక సినిమా వారివల్ల పత్రికలయందు ప్రచురింపబడిన అత్యద్భుతమైన ప్రకటనలో “యాచించిగాని లేక ఋణముచేసిగాని, కడకు దొంగిలించియైనను ధనస్వీకారము గావించి చూడదగిన సినిమా ప్రదర్శింప బడు” నని వ్రాయబడియుండెను. పెద్దఅక్షరములతో లిఖింపబడిన “యాచన, ఋణము, చౌర్యము” అను మూడుమాటలెట్టిహితము ను ప్రజలకు గరపుచున్నవో తిలకింపుడు. సామాన్యప్రజల మనంబులెట్టి యసమ్మతమైన పద్ధతులతో నాకర్షించుటన్యాయమా? ఋణముచేసి యాచించియును రెండు పద్ధతు లట్లుండనిండు. దొంగిలించుటయును మూడవపద్ధతి గూడ నవలంబించుమని ప్రజలకు సినీమావారు హితోపదేశము చేయుటెందులకు? సినిమా చూచుటకై చేయునట్టి దొంగతనము నేరముకాదా? సినీమా గొప్పతనమును పొగడుకొనుటకు వారికి స్వాతంత్ర్యము గలదుగాని అక్రమ పద్ధతుల నవలంబింపుడని చేయు ప్రజాప్రబోధమువల్ల వారు తమ గౌరవమునే గోలుపోవుదురని యెరుగుదురు. మనోబలము లేనట్టి బీదవారు ఇట్టి ప్రకటనలవల్ల దుర్నీతిపరులగుట తటస్థించునని నమ్మవలసియున్నది. ఇట్టి ప్రకటనలను ప్రచురించుటయందు సినిమావారి స్వార్థపరాయణత్వమునకు పత్రికలు తోడ్పడుట అసమ్మతమైన కార్యము.

పత్రికా కార్యస్థానములకు ప్రకటనా ప్రచురము వలన గూడ కొంత ఆదాయము గలదు. కాని ఈ కాలములో వెలువడు కొన్ని పత్రికలకు చందాధనము కంటె నెక్కువ ఆదాయము ప్రకటనల ప్రచారములవల్ల గలుగుచున్నదేమో? పత్రికా నిర్వాహణము యొక్క ముఖ్యోద్దేశమేమి! గృహమునందు పిల్లలకు తల్లిదండ్రులవలె, పాఠశాలయందు శిష్యులకుపాధ్యాయునివలె, సంఘమందు స్నేహితునివలె, అన్నివిధముల ప్రజలకు హితోపదేశము చేయుటయేగాక లోకములోని వింతలు, విశేషములు, వార్తలు దెలియజేయుటగదా! అమెరికాలోనందు విద్వాంసుని అభిప్రాయములను హిందూదేశమందలి తత్వజ్ఞాని కనుగొనుటకు మార్గమెయ్యది?

ఇంగ్లాండు దేశమునందు వెలువడిన నూతనయంత్ర కౌశల్యమును వేలకొలది మైళ్ల దూరముననుండు పల్లెటూరి కాపురస్థుడు వార్తాపత్రికలు లేకున్న నెట్లు కనుగొనగలడు. ఇట్టి పెన్నిధియైన దుద్యములు నెరవేర్చుటకై సృజింపబడిన వార్తాపత్రికయందు ప్రకటనా ప్రచురణమునకై తావుకల్పించుకున్న నెట్లు? కాని ప్రకటనలందలి సత్యమును గ్రహించి నిశ్చయమునిమ్మినగాని ప్రకటింపరాదదన్న కట్టుదిట్టము లేర్పరచుకొనుటయావశ్యకము. ఏలనన, అసత్యములగు ప్రకటనలవల్ల పత్రికా గౌరవము తగ్గునను టనిర్వివాదాంశము. ఏదైన నూతనగ్రంథము వెలువడిన ... న్నందు పత్రికా సంపాదకుల కంపుయాచారము గలదు. గ్రంథ పరిశీలనానంతరము నిష్పక్షపాతబుద్ధితో తమ యభిప్రాయమును పత్రికలో ప్రకటించు స్వాతంత్ర్యము పత్రికాధిపతులకు గలదు. అటులే తక్కిన ప్రకటనలను గురించికూడ సాధ్యమైనంతవరకు జరుగవలెను. వాగ్డంబరము, పదసౌష్టవము గల ప్రకటనలను ప్రచురించుటవల్ల ప్రజలందలి యసత్యమును గ్రహించినప్పుడు పత్రికా గౌరవ మున్నను కొంతవరకు భంగము గలుగును. “ఉపవిలేఖకుల యభిప్రాయములకుగాని వారిచే వ్రాయబడిన యంశములకుగాని పత్రికా సంపాదకు లుత్తరవాదులు కాజాలరు” అని తరుచుగా వ్రాయబడును. కనుక పత్రికాసంపాదకులకు స్వానుభవములేని ప్రకటనలు చేయుగా ప్రచురించి తాముత్తరవాదులము కాజాలమని సూచించవలెను. ఇట్టి వానియందు ప్రజలకు విశ్వాసము కలుగుటకు గను

క పత్రికలోని ప్రకటనల యందు సూచింపబడిన విషయములను పరిశీలించుటకు పత్రికాధిపతులకు వీలు క్రమముగా గలుగవచ్చును. పత్రికాధిపతి యభిప్రాయము లేని ప్రకటనలవల్ల లాభము గలుగజాలదన్న సంగతి కనిపెట్టబడును. ఇట్టివే కొన్ని కట్టుదిట్టము లేర్పరచుకొనినచో “మేలైన జరీ పట్టుపంచెలు ఒకనాటి కొనిచూడుడు. కొన్నిమాత్రమే మిగిలి యున్నవి. అంతమైనవి నేనే వ్రాయుదు” అనునట్టి ప్రకటనల వలన ప్రజలు మోసపోవుట సంభవించదు. ముఖ్యముగా పల్లెలలోని ప్రజలిట్టి ప్రకటనల వల్ల మోసపోవుచున్నారు. పైన వివరింపబడిన దుర్నీతి ప్రేరితములైన వాక్యములుగల ప్రకటనల ప్రచురణము నిషేధింపబడవలెను. ఈ విషయమై మిత్రుల విమర్శనమునకు పత్రికాధిపతుల యభిప్రాయమునకును ప్రస్తుతము వదలివేయుచున్నాను.

హైదరాబాదు పదతిఖండనము

౧

మాలవ్యాగారి అధ్యక్షత

జూలై ౨౭ నాడు పండిత మదనమోహన మాలవ్యాగారి అధ్యక్షతను కాశీలో నొక మహాసభజరిగెను. మితవాదులును, లిబరలు పక్షమువారును ప్రముఖ్యము వహించిరి. అధ్యక్షులు ప్రశంసానంతరము ప్రస్తుత గవర్నమెంటు విధానమునకు తీర్మానము ఉపపాదింపబడెను. కాశీ మునిసిపల్ బోర్డు అధ్యక్షులు పండిత ఇక్బాల్ నారాయణ గుర్తుగారు దీని నుపపాదించిరి. వీరు దీర్ఘముగా హానికరపద్ధతుల విమర్శించిరి. రావు వైద్యనాథదేవు శివపురి, గౌరీశంకర ప్రసాద రావు నాయుడు యస్ సి సన్యాలుగార్లు తీర్మానమును బలపరచుచు మాట్లాడిరి. తీర్మానము ఏకగ్రీవముగా నామోదింపబడెను.

ఆ తీర్మానమున హానిగారు పార్లమెంటులో గావించిన ప్రసంగము, భావమును ద్వారణిలో

ను పెదదారి బట్టి యున్నవనియు, ప్రభుత్వకార్యాల యమిప్పటి విశేషాధికారముల వహించుట కవసరము కొన్నాను ఉండియు దలేకని యు, ఆర్డినెన్సు విధానమువలన రాజకీయ తరమైన యితరపాక కృత్యములు దుర్లభమైనవని యు స్పష్టపరుపబడెను. నూత్నముగా ప్రకటించిన స్కీములు అర్డినెన్సు గాంధీ ఇండియా ప్రభుత్వ శాసనోద్దేశ్యమునకు విరుద్ధమనియు, దానిని విరమించి రాజకీయ ఖైదీలను విడుదలచేసి కాంగ్రెసుతో రాజీపడవలెననియు కోరబడెను.

భావి రాజ్యాంగ సంస్కరణములను గూర్చి ఇండియా మంత్రి గారుంచిన నూత్న ప్రకటన పూర్వపద్ధతికి భిన్నముగానున్నదనియు, దీని విడనాడి భారతీయులు సంస్థానాధిపతులు, బ్రిటిషువారు సరిసమానముగా కూర్చొని, ఏకముఖమునకు వచ్చునట్లుగా సమాలోచనలు జరిపింపవలెననియు, అట్లు చేయనిచో భారతీయ లెవ్వరును యొట్టి చర్చలందును పాల్గొనరాదనియును తీర్మానింపబడెను.

జాగీరు ప్రజల విద్య

(విద్యాభిమాని)

పైశీర్షికతో గోలకొండ పత్రిక యొక్క గత సంచికలో వెలువడిన ప్రధాన వ్యాసమును చదివిన మీదట, «నిజామ్ విజయ», యను మహారాష్ట్ర పత్రికలో వెలువడిన యంశములు విషయమునకు సంబంధించినవగుటచేత, వాని సంక్షేపించుచు వ్రాయవలసివచ్చినది.

గోలకొండ పత్రికలో ఉద్ధృతము చేయబడిన విద్యాశాఖవారి లేఖ హోంసెక్రటరీ గారికి పంపబడిన తరువాత జాగీర్దారు కాలేజి బోర్డువారు ఈ విషయమున నేమి యభిప్రాయ మిచ్చిరో తెలియదు కాని జాగీర్దారుల సంఘముయొక్క కార్యదర్శియు మన శాసన నిర్మాణ సభలో నొక గౌరవనీయ సభ్యులునునగు నవాబు బహద్దరు జంగుగారి పక్షమున హోంసెక్రటరీ గారికొక లేఖ పంపబడినదని తెలిసినది. దానిలో అసలు విషయమునకు స్పష్టమైన జవాబు పంపక ప్రభుత్వము వారిపైన కొన్ని ప్రశ్నలు చేసినారట. ఆ ప్రశ్నలకు జవాబు ప్రభుత్వమువారిచ్చిన తరువాత అసలు విషయములో జవాబు పంపుకొనుటకు వీలగునని అన్నారట. ఈ లేఖలో జాగీర్దారుల సంఘమువారు, మన ప్రభుత్వమువారు ప్రజల విద్యకొరకు తమ ఆదాయములో ఎనిమిదవ నొక భాగము ఖర్చుచేయుచున్నారను విషయమునే సందేహించిరి. నవాబు దేహ బహద్దరు గారు ఈ క్రింది ప్రశ్నలకు ప్రత్యుత్తరము నొసగ వలసినదని కోరిరి. మరియొక సంగతి ఏమనగా ఈ విషయమున జాగీర్దారు కాలేజిబోర్డువారి యభిప్రాయమునకు మేము బద్ధులము కాజాలమనియు వారి యభిప్రాయమును మా ప్రత్యుత్తరమును మార్చజాలదనియు వారు వ్రాసినట్లు తెలియుచున్నది.

ప్రశ్నావళి

(౧) క్రొత్త పన్ను వేయవలెనని తాలీమాతు నాజము గారు జాగీర్లు ఎన్ని విధములుగ నున్నవో గమనించిరా? వాని సంబంధమగు షరతుల నెరుగుదురా? ఈ పన్ను అన్ని జాగీరులపైన సమానముగనే వేతురా! ఏమైన భేదముండునా? కొంత వవిధమైనచో అట్టి భేదమును ఏసాధనములపైన ఆధారపరతురు.

(౨)(అ) ఈద్రవ్యము ఎక్కడెక్కడ వ్యయము చేతురా? లేదా? విద్యాశాఖ యమముల ప్రకారము పాఠశాలల స్థాపించుటకొరకు గ్రామజనసంఖ్య ఉండవలసినంత లేనిచో అట్టిజాగీరును గురించి ఏమి చేయుదురు?

(ఆ) ఒక జాగీరుపైకము ఇంకొక జాగీరులోని పాఠశాలలకొరకు వినియోగించినచో ఈ అన్యాయమునకు కారణము లేవి?

(౩) సర్కారె ఆలీవారు జాగీరు ప్రజల చదువుకొరకు ప్రత్యేకమైన స్కీము తయ్యారు చేసినారా? చేయని పక్షమున ఇప్పుడు జాగీరులలోని చదువు ఎట్లు ఉపేక్షణీయమైనది?

(౪) బ్రిటిషు ఇండియాలోని జమీందారీలనుండి గాని ఇతర దేశీయ రాజ్యములలోని రెసిడెన్సీల నుండి గాని ఈ విధముగా పైకము వసూలు చేయబడుచున్నదా?

(౫) సర్ఫెఖాసు జిల్లాలోను తాలూకాలోనకూడా ఈ ప్రకారమే వసూలు చేయబడునా?

(౬) తాలీమాతు నాజము సా॥కు ౧౨ సంవత్సరములు పనిచేసినతరువాత వేయి రూపాయల పెన్షను యియ్యబడినది. నియమముల ప్రకారము అధిక పక్షము ౭౫౦ రూపాయిల పెన్షను వారికి దొరికవలసియుండెను. ఈ వేయి రూపాయల ఖర్చుకూడ పైనచెప్పిన ౧/౮లో చేరియున్నదా?

(౭) (అ) ఇంగ్లీషు యిలాకాలో ఐ. సి. ఎస్. అధికారికి జీతము రు. ౧౬ చో॥ ఎక్కువచేయబడుచుండును. ఇచ్చటి తాలీమాతులో అంతకంటె ఎక్కువగా ఇచ్చుపద్ధతి యున్నచో ఈ అధికభాగము కూడ పైచెప్పిన ౧/౮లో చేరియున్నదా?

(ఆ) ఐదు సంవత్సరముల తరువాత, అధికారికి సగముజీతము పెన్షను ఇచ్చునటుల చేయబడు కరారు విద్యాశాఖపైన భారము కాదా!

(ఇ) దేహపరిశ్రమ పరీక్షకై ఒక నదరు మొహతమము యూరపుఖండమునకు అమెరికాకు వెళ్లివచ్చిన నిపుణునకు రు. ౫౦౧ నుండి ౧౦౦౦ వరకు ఇదివరకే యుండగా ఒక అమెరికా దేశీయునకు (వై. యం. సి యే లో రు. ౪౦౦ జీతముపైన నుండి యూలేరు) రు॥ ౧౬౦౦ జీతముపైన వప్పించబడెనుగదా ఇది సూచన పైన పేర్కొనిన ౧/౮లో చెరియున్నదేనా?

(౮) సన్ ౧౩౪౦ ఫసలీ మవాజనా ప్రకారము దాదాపు నాలుగులక్షల రూపాయలు మనదేశమునకు బయటనున్న పాఠశాలలకై తాలీమాతు గ్రాంటు నిచ్చుచున్నారు. దేశములో ద్రవ్యలోపము చేత విద్యాభివృద్ధి మందగించి యుండగా ఇంతద్రవ్యము బయటికి పంపక మనవిద్యకే వ్యయపరచినచో బాగుండదా ఇదికూడ పైనచెప్పిన ౧/౮లో చేరియుండలేదా!

(౯) బయటికి ప్రతిసంవత్సరము పంపబడుచున్న ఈ పైకము సక్రమముగా వ్యయమగుచున్నదో లేదో కనిపెట్టబడుచున్నదా! దానికిపొరు ప్రత్యేకమైన తాలీమాతులో నున్నదా!

కొన్నికొన్ని విషయములను బట్టి ఈద్రవ్యము అక్రమముగా ఖర్చగుచున్నట్లు కనుపడుచున్నది. ఈ మవాజనాలోనే ౭౦ వేల రూపాయల కొత్తను నదరు మద్దు తాలీమాతులో యత్నొమ్ముగా ఇవ్వబడుచున్నట్లున్నది ఇది ఎవ్వరికియ్యబడుచున్నది. ఈ కొత్త మొత్తము గత పదివత్సరములలో లక్షలగునుగదా! ఇది ౧/౮లో చేరియున్నదా! ఇట్లు కొన్ని లక్షలరూకలు పరదేశముల కంపుటకంటె మనప్రజల విద్యాభివృద్ధికై దీనిని వ్యయపరచుట మంచిదికాదా!

(౧౦) మేహ్యూదొరగారి రిపోర్టు దయచేసి పంపగలరా! మానంఘము దానివివరములు కోరుచున్నది.

(౧౧) నిజాము రాష్ట్రముయొక్క విద్యాపరిశీలనము (Educational Survey) జరిగినదా? దాని ప్రతి పంప ప్రార్థన.

(౧౨) తాలీమాతునుండి ఏయే బయటి పత్రికలకు సహాయమియ్యబడుచున్నదో వాని కొరకగు వ్యయము ఎంతో చూపినచో దేశలాభమునకై ఈ పైకము వ్యయమగుచున్నదా, లేక పత్రికాధిపతుల సహాయార్థము వ్యయమగుచున్నదా తెలియగలదు.

(౧౩) ఉస్మానియా యూనివర్సిటీ, దారుత్తర్జుమా ఏవి ఖర్చులు తగ్గించవీలు లేదా? ఆతగ్గింపుద్రవ్యమును ప్రారంభవిద్యాభివృద్ధికై వ్యయము చేయవచ్చునుగదా.

(౧౪) సికింద్రాబాదు రెసిడెన్సీ బజారులనుండి కూడ ప్రజలవిద్యకొరకు ద్రవ్యమును సర్కారు ఆలీవారు తీసికొనుచున్నారా? ఎంతతీసుకొనుచున్నారు?

(౧౫) మతవిద్యాశాఖ వ్యయము ఎంత? దానికగు ఖర్చుయొక్క ఫలితము లేమి?

[౧౬] గుర్బర్గాలోని స్త్రీల ట్రేనింగు స్కూలుకును కాలేజికిని అగు వ్యయము ఎంత? వాని ఫలితము లేపాటివి?

[౧౭] ఉపాధ్యాయుల ట్రేనింగు స్కూలు యొక్క వ్యయములు ఎంత, గత ౫ సవత్సరముల ఫలితములు ఏపాటివి?

[౫ వ పేజి చూడుము]

వనపర్తి సంస్థానపు వారసత్వపు కేసు

ప్రీవీకౌన్సిలులో తీర్పు పొందుటకు విచారణ

సంవత్సరమునకు రు. 7,00,000 రాబడివచ్చు వనపర్తి సంస్థానపు కేసు బుధవారమునాడు ప్రీవీ కౌన్సిలులో విచారింపబడెను. వనపర్తి మహారాజాగారగు రామేశ్వరరావు మహాభూపాల్ గారి జ్యేష్ఠపుత్రుని కుమారుడును, మైనరును అగు రాజా రామేశ్వరరావుగారికిని, రాజా రామదేవు గారికిని ఈ కేసు జరుగుచున్నది.

సర్ తేజ్ బహద్దర్ సప్రూగారు మైనరు రాజా రామేశ్వరరావుగారి తరఫున వనిచేసిరి. రామచంద్రనాయకు బారిస్టర్ గారు, మరియితర్లు రాజా రామదేవుగారికి వకీళ్ళుగానుండిరి. కేసు మొదట అతియాత్ కమిటి కమీషనరుగారగు రాజా బహద్దర్ రాయజగ్ మోహన్ లాల్ గారిచే విచారింపబడెను. ఉభయవాదులును అతియాత్ కమిటీకి అప్పీలు దాఖలుచేసిరి.

సర్ తేజ్ బహద్దర్ సప్రూగారు మైనరు రాజా రామేశ్వరరావుగారి తరఫున ఈ క్రింది వి[illegible]న వాదించిరి. వనపర్తి సంస్థానము అవిభక్తమనియు, అది కుటుంబములోని జ్యేష్ఠునకే సంక్రమించుననియు, లేటు మహారాజాగారు సంస్థానమును పరిష్కారము చేయు సందర్భమున ఇచ్చిన ప్రమాణవాఙ్మూలము వారి ఉద్దేశ్యమును సూచించుచున్నదనియు, వనపర్తి సంస్థానము మిగుల పురాతనమైనదనియు, సప్రూగారు వక్కాణించిరి.

రాజా రామదేవరావుగారి న్యాయవాదులు అతియాత్ కమిటీవారికి చెన్నపురి రాజధానిలో నున్న ఆస్తి విషయమై పరిష్కరించుటకు అధికారములేదనియు, కేసు అమలులో నున్నంతవరకు ప్రస్తుతము హక్కు కలిగియుండుటయనియు, తరువాత వారు శాశ్వత హక్కుదారు డగుననియు తప్పిలు ఎక్కడలేదనియు రాజా రామదేవరావు గారి తరఫున వాదించిరి.

లేటు మహారాజా రామేశ్వరరావు మహాభూపాల్ గారు మరణించిన 18 మాసములలో వారి జ్యేష్ఠపుత్రుడు మరణించెను. వీరు జీవించియుండగా తనతండ్రి తరువాత మహారాజ కావలెనని దరఖాస్తు పెట్టుకొనిరి. తండ్రిమరణానంతరము వారి మైనరు కుమారుడగు రాజా రామేశ్వరరావు తన తండ్రివలెనే వారి అనంతర వారసుడని దరఖాస్తు పెట్టుకొనిరి. అప్పుడు మైనరు పిన్నతండ్రియగు రాజా రామదేవరావుగారు ఏలాంటి ఆటంకముగాని అభ్యంతరముగాని పెట్టియుండలేదు.

అతియాత్ కమిటీ ఛీఫ్ కమీషనరుగారు, సంస్థానముయొక్క ఆదాయమును విభజించుటకు వీలులేదనియు, రాజా రామదేవరావు వయస్సున పెద్దవాడగుచున్నందున, ఆస్తిని తన స్వాధీనములో నుంచుకొనగల సమర్థుడు గనుకను, మైనరు రాజా రామేశ్వరరావు యుక్తవయస్కుడై, తన ఆస్తిని తన పరిపాలనక్రింద నుంచుకొనగల సమర్థుడని సర్కారువారికి తోచువరకును, సంస్థానము రాజా రామదేవరావు స్వాధీనములో నుండవలెనని తీర్పుచెప్పిరి. అపీలునందు న్యాయమూర్తులలో భిన్నాభిప్రాయములు కలిగెను. ప్రధాన న్యాయమూర్తిగారు, 15 తరములనుండియు సంస్థానము జ్యేష్ఠకుటుంబమునకే సంక్రమించుటయు, ఆస్తిగాని, ఆదాయముగాని ఎన్నడును విభజింపబడకుండుటయు కుటుంబాచారమని అభిప్రాయపడిరి. ఇద్దరు న్యాయమూర్తులకును అభిప్రాయభేదములు కలిగెను. సర్ రిచర్డ్స్ చెనివిక్స్ ట్రెంచిగారు నవాబ్ అఖిల్ జంగ్ గారితో ఏకీభవించి రాజా రామదేవరావు ఖర్చులుపోను ఆదాయములో అర్ధభాగమునకు హక్కుదారుడని తలచిరి.

సప్రూగారు, సంస్థానపు ఆస్తిగాని, ఆదాయముగాని విభజించుటకు వీలులేదనియు, సంస్థానము జ్యేష్ఠకుటుంబములో ఒకనికిమాత్రమే సంక్రమించుట కుటుంబాచారమనియు, వనపర్తి శాఖకు స్థాపకుడగు వీరకృష్ణారెడ్డిగారి కాలమునుండియు సంస్థానము జ్యేష్ఠ కుటుంబములో వానికే సంక్రమించుచున్నదనియు నుడివిరి. వనపర్తి సంస్థానాధిపతులు మొహమ్మదీయ సుల్తానులకు యుద్ధసమయమందు సహాయముచేయు షరతుమీద సంస్థానము పొందిరనియు, హైదరాబాద్ ప్రధానమంత్రిగారగు సర్ కిషన్ ప్రసాద్ బహద్దర్ గారు కే. శే. వనపర్తి రాజగారికి "మహా భూపాల్ బహద్దర్" అని బిరుదొసంగి, 3,500 అశ్వదళము కలిగియుండుటకు అధికారమొసంగిరనియు సప్రూగారు పలికిరి. వనపర్తి సంస్థానము వారియొక్క కుటుంబాచారము ఆస్తి, ఆదాయము మొత్తముగా జ్యేష్ఠ కుటుంబములో వానికి సంక్రమించుటయనియు అది సర్కారువారు సమ్మోదించిరనియు, వారికియుద్ధసమయమున సర్కారువారికి తోడ్పడవలయును గనుక, ఆసంస్థానము ఆస్తిగాలోని, ఆదాయము లోగాని విభజింపబడకుండ ఏకముగా నుండుట సర్కారువారి శ్రేయస్సునకును, [illegible]మునకును అత్యవసరమని సప్రూగారు వక్కాణించిరి

జమిందారుగాని, జాగీరుదారుగాని మరణించినప్పుడు ఆజమీను ప్రభువునకు చెందును. దానిని ప్రభువుచిత్తము వచ్చినవారికివ్వవచ్చునుగాని, సాధారణముగా మరణించిన జమిందారు కుటుంబములో వానికే ఇచ్చును. మొటమొదట జమిందారునకు పన్నులు వసూలుచేయు పనిమాత్రముండెడిది. క్రమముగా ఆభూములకు హక్కుదారులై, తుట్టతుదకు తనకుటుంబమువారికి సంక్రమింపదొడగెను. అదేప్రకారము వనపర్తి సంస్థానము విభజింపబడక ఏకముగా జ్యేష్ఠకుటుంబములో వానికి సంక్రమించవలెనని సప్రూగారు చెప్పిరి.

కీర్తిశేషులైన వనపర్తి మహారాజాగారు తన అనంతరము పెద్దకుటుంబమువారే సంస్థానమునకు హక్కుదారులని తలచియే, శాశ్వతిమను వృత్తునకు కొంతశక్తియు, నెలకు రు. 3,000 ను మనోవర్తికి ఆదాయమును ఏర్పరచిరి. ఇదియుగాక లేటు వనపర్తి మహారాజాగారు 13 సంవత్సరముల క్రిందట తనకుటుంబ చరిత్రను వ్రాయుటకై నెలకు రు. 80 వేతనముమీద ఒక బ్రాహ్మణకవిని తీసుకొనియుండి నియమించెను. ఆబ్రాహ్మణుని విచారించుటవలనను, వానిచే వ్రాయబడిన పుస్తకమును పరిశీలించుటచేతను, 12 తరములనుండియు సంస్థానము పెద్దకుటుంబమువారికే సంక్రమించుట కుటుంబాచారమని సప్రూగారు రూఢిపరచిరి. ఈవిధముగా అనేక సారాంశములు చెప్పి సప్రూగారు సంస్థానము మైనరు రాజా రామేశ్వరరావునకు సమిష్టిగా చెందవలయునని నిరూపించిరి.

రాజా రామదేవరావుగారి వకీలగు దివాన్ బహద్దర్ యస్. అరవముద అయ్యంగారు లేటు మహారాజాగారి కొలువునందుంచబడిన బ్రాహ్మణుని ఎదురు సవాల్ చేయవలెనని కోర్టు అట్లుచేసిరి. రాజా రామదేవరావుగారి ఇతరవకీళ్ళు బ్రాహ్మణపండితునిచే వ్రాయబడిన పుస్తకము లేటుమహారాజాగారి జీవితకాలములో జరిగిన విషయములు మాత్రమే నిజమనియు, అపుస్తకములో కుటుంబాచారమును నిరూపించలేదనియు, అందులో రెండవకుమారుడు సంస్థానాధిపతియగుట కనబడు దనిగాని [illegible]బడలేదని వాదించిరి.

సప్రూగారు ఆస్తి జ్యేష్ఠ కుటుంబములో వానికే చెందవలయుననియు, అది కుటుంబాచారమనియు నుడివిరి. ఈవిషయమును సరిగ్గొందరు సాక్షులను విచారించి బలపరచిరి. సప్రూగారు రాజా రామేశ్వరరావు తరఫున వాదించుట పూర్తియైన తరువాత బారిస్టరుగారగు రామచంద్ర నాయక్ గారు రాజా రామదేవుగారి తరఫున ఈ క్రిందివిధముగా పలికిరి. వనపర్తి సంస్థానాధిపతులు జాగీరుదార్లను పోలియుండిరనియు, వనపర్తి సంస్థానమునకు మిరాసిహక్కు తొలగింపబడినదనియు వక్కాణించిరి.

విచారణానంతరము న్యాయమూర్తుల సంఘాధ్యక్షుడగు సర్ చెనివిక్స్ ట్రెంచిగారు ఉభయుల దరఖాస్తులను నిరాకరించిరి. ఈకమిటీవారు ఇదివరకు చేసియుండిన తీర్పునే ఖాయపరిచిరి.

బొంబాయి అరెస్టులు

శ్రీనివాసజీ అను ప్రసిద్ధనాయకు నరెస్టు చేయబడెను. పోలీసులు మహాత్ముని మార్గములో ఒక యింటిపై దాడిచేసి బందెను కాంగ్రెసు కాగితములను లాగుకొనిరి.

[illegible] కల్బాదేవి రోడ్డులో ఒక యింటిలో 6000 కాంగ్రెసు కరపత్రములను లాగికొనిరి. 4 గురిని అరెస్టుచేసి అగస్టు 1 వరకు రిమాండులో నుంచిరి.

ఎస్ప్లనేడు పోలీసు కోర్టులో పికెటింగు చేసినందులకు ఒక వాలంటీరు 4 నెలలు కఠినశిక్షను, రు. 30 జరిమానా విధింపబడిరి.

అవసర సంఘమునకు శిక్ష.

31 వ బొంబాయి అవసరసంఘసభ్యునకు ఒకొక్కరికి 1 సం॥ కఠినశిక్షను విధించబడెను. కాంగ్రెసు భవనముపై దాడి వెడలునప్పుడు వీరు అరెస్టు చేయబడిరి.

కాంగ్రెసు భవనముపై దాడి వెడలినవారిలో 24 గురికి 6 నెలల కఠినశిక్షను, 3 గురికి 4 నెలలు శిక్షను విధింపబడెను.

ఐయిర్లండుపు ప్రభుత్వమువారి బ్రిటిషు వస్తువులపైదిగుమతి పన్నుల జాబితా

సిమెంటుపైని పన్ను నూటికి	25
ఎలక్ట్రికలు సామానులు	30
చక్కెర బెల్లము (మొలాసెసు)	
గులాబు—హండ్రెడు వెయిటుకు 28 పెన్సులు	
సాకరీను—ఔన్సుకు 9 పెన్సులు	
ఇనుము ఉక్కు వస్తువులు—నూటికి	20

చక్కెర తప్పు తక్కువ మధురపదార్థము, కోకో, టీయు, పైన్సులతోగాకు, స్పిరిట్సుకు ఒక ఎలాండ్ పౌను (40 తులములు) ఎత్తును ఒక పౌండ్ గు పరిగణపదార్థములకు ఒక గాలనుకొలతకు మూడు పెన్సులు.

పంది మాంసము సాసేజెసు—హండ్రెడు వెయిటుకు 20

షిల్లింగులు జాల్మానా చేయు పరికరములు నూటికి 100

ఉత్తర ఐయిర్లండునుండి వచ్చెడు ఉర్లగడ్డలకు మాత్రము ద్యూటీలమీద ప్రత్యేకపురేటు తక్కిన ఉర్లగడ్డలకు ప్రత్యేకపురేటు రద్దుచేయబడెను.

ఈ పన్నుల రేపటినుండి అమలులోనికి [illegible] గ్గమీద గూడ పన్ను వేయబడెను.

ఆంధ్రచారిత్ర పరిశోధక మండలి

ఓరుగల్లు

3-7-32

భువనగిరికోట సందర్శనము

(విద్వాన్ కంభంపాటి అప్పన్న శాస్త్రిగారు)

ప్రాచీన దుర్గములు దర్శించు తలంపులుగు వానంద ము ననుభవింపవలసినదియేకాని యిట్టిదని చెప్పవలనికాదని యొన్నటి సెలవులలో మేము చూచిన భువనగిరికోట దృశ్యావలోకము వలన మాకనుభవ సిద్ధమైనది.

ఉదయము తొమ్మిది గంటలకు భోజనము చేసికొని భువనగిరి కోటను నొక విద్యార్థిని తోడు పెట్టుకొని వెళ్ళితిమి. కోట దక్షిణభాగమున నేటవాలుగా నున్న చట్రాయి బండపై నెక్కుట కారంభించి కొండ పైభాగమునకు గుంజ ఇందుల యెత్తునకు బోవునప్పుడు వారిలో ప్రప్రథమున నొక ముఖద్వారము కలదు. దాని నిర్మాణమునుబట్టి ఆది మహమ్మదీయుల కాలమున కట్టినదని చెప్పవచ్చును. తలుపులు ఇనుప రేకులతో తాపడము చేయబడి, పెద్దబుడుపులుగల మేకులు తలుపులకు బిగించబడి యున్నవి. ఆ ప్రవేశద్వారము ముందరొక అడ్డుగోడయు, ఆ ద్వారముదరను గ్రిందినుండి యెక్కి వచ్చుటకు రాతిమెట్లును అమెట్లపై నెక్కునప్పుడు ఎడమచేతివైపున కోటగోడయును నిర్మింపబడి యున్నవి. ప్రవేశద్వారమునకు చిన్ని తలుపుమాడి నుండి. అన్ని విధముల నాతలుపులు [illegible] నుండి లోపలికిపోయి కొంచెము మెట్లెక్కి మీదికిపోయినగా మఱియొక చిన్న ద్వారము కానవచ్చును. ఈరెంటి ద్వారముల మధ్యను నన్నటువంటి అడ్డుగోడలు, కోట బురుజులు చేయబడి కోట లోనికి శత్రువులు ప్రవేశించుట కొకగొప్ప యాటంకముగా నున్నవి. అక్కడినుండి మఱికొంతదూరము పోయిన మఱియొక చిన్న ద్వారము కానవచ్చును. ఈ ద్వారము నిలువుగానున్న స్తంభములపై అద్భుతమైన ప్రతిమలు చెక్కబడియున్నవి. ఇంకా కొంతదూరము పైకి పోయిన పిమ్మట మఱియొక ద్వారము కనబడును. ఇదియు మహమ్మదీయుల కాలమున కట్టబడినదని దాని నిర్మాణమునుబట్టి తెలియగలదు. దీని సమీపమున నొక చిన్న మసీదు శిథిలమైనది కలదు. ఈ భాగమున కొండ నిటారుగా నుండి దానిపై సైనికులకు కావలసిన సాధనసామగ్రి నుంచుటకు నెడి కొట్టులవు. శత్రుసైన్యములను బంధించు బిలములు యెత్తుగా కట్టబడిన మిద్దె భాగములును దానిపై తోపులను గూడ కలవు. ఇక్కడినుండి ప్రాచీనమగు [illegible] నిలువుటద్దముల సంబంధించిన అనేకవిషయములు కలవని మన కొరకేనా కాలక్షేపముగా [illegible] నివేదికలో గలదు.

ఈ భాగమునుండి కోటకొంచెము యొక్క మాపురము పైకిగల "రాణి మహలు" అనబడు రాజుగారి యంతఃపుర సౌధము కానవచ్చును. ఆ భాగమునకు చేటవాలుగానున్న కొండ నెత్తుముల [illegible] ప్రాచీనులు కొన్ని మెట్లుగా చెక్కియున్నారు. కొన్ని చోట్ల ఇనుపకీలలు [illegible] ఆకొండ శిఖరమునకు పోవుదారి [illegible] కొండపై గోడలు కట్టబడి యుండెను. ఒకటి నిటారుగా [illegible] కొలనులో [illegible]. ఈకొండపై పురాతనమగు నేటవాలుగానున్న గుట్టభాగమున [illegible] పోవుటకు [illegible] మాపురమునకు నెగనీ పోవునపుడు [illegible] కొలను [illegible] జలాశయము గలదు. [illegible] జలములోనికి [illegible]. దీనికి దక్షిణమున [illegible] కట్టబడియుండెను. [illegible] కొన్ని గదులు [illegible] నిర్మాణమైనది [illegible] నిర్మింపబడిన విశాలమగు [illegible] కొండ [illegible] కట్టబడినది [illegible] పెద్దగోడలు [illegible] కొన్నిటి [illegible] చిన్న ముఖద్వారములు గలవు. అడుగడుగున మెట్లు కానవచ్చును. [illegible] నంది

విగ్రహము కలదు. అవరిది ముఖమునకు ముందరనే కొలను నది కి కనబడి యున్నవి. దానికి ఈశాన్య ప్రక్కనరు గర్భగుడి కానవచ్చును. కోటకొండ మాపురమునకు వచ్చుదారిలో తూర్పువైపున కొండమీద ప్రదేశమునందు రోయబడిన నల్లరాతి స్తంభములు, అవి చెకరిచేయబడి యున్నవి. అవి దేవాలయ స్తంభములనుటకు సందేహముండదు. అనగా నొకచిన్ని దేవాలయము గర్భగుడి చెట్టున్న పోట జలాశయమునకు పశ్చిమముగా కోటగోడకు తూర్పువైపునను నుండి యుండవచ్చును. దానికి రెండవ ఆవరణమునకు పోవుటకు గుండ్రని మెట్లు గలవు. ఆమెట్లెక్కి పోయినచో కొండపైభాగమునకు చేరగలము. [illegible] తూర్పు పశ్చిమపైపులకు మఱికొండ మందిర విశాలభాగములు గలవు. [illegible] దేవాలయములలో ఉన్నట్లు కట్టబడినవి. శిథిలము కాగా [illegible] పునాదులతో కూడి మిగిలియున్నవి. [illegible] కొంతభాగమున వంటశాలయొకటి కలదు.

కోటకొండకు తూర్పువైపున నుండి పశ్చిమవైపునకు వచ్చు కోటగోడనంటి వచ్చుచుండగా కి. డబ్లు. డి. ఆలీసు కొన వచ్చుభాగమున కోటకు రెండు దొంగదారులుండెను. కోటశత్రువులవశమైనప్పుడు నిరపాయముగా దప్పించుకొని పోవుటకు కొన్ని క్రిందిద్వారములు కలవు. ఒకటి ఉత్తరమునకు పోయి సప్తమమునకు మరలును. అనుమ్ముమునకు చేయబడిన అద్దరాయి నిమ్మన రెండుపీఠములు, పూలహారములు, బుట్టు కొని ముఖముఖగా నిలుచుండి కొంతేనెత్తి కొనియున్నటులు. ఆ రెండుపీఠములకు మధ్యనొక విగ్రహమున్న చిహ్నములు గానవచ్చును. అవిగ్రహము గజలక్ష్మీ విగ్రహమై యుండవచ్చును. అది చెక్కిచేయబడినది. అదితో ఒబిగబడినదగుటచేత గానబడుట. ఆ ద్వారబంధమునకు రెండువైపుల ఇద్దరు ద్వారపాలకుల విగ్రహములుండిన గురుతులున్నవి. అద్వారము నొక దేవాలయద్వారమునకు కేమియు సందేహముండదు. ప్రధానద్వారమునుండి కొంతపైకెక్కిన కొన్ని చిన్న ద్వారములు వాటిపైనున్న పైన కోటగోడ కానవచ్చును.

దానిక్రిందిభాగమున నొక సొరంగము కానవచ్చును. ఈసొరంగమునుండి క్రిందికి దిగివచ్చినచో దక్షిణముగా మరలిన ఉత్తరపువైపుకు మెట్ల మైపోవు కిందిద్వారమును దానిప్రక్కన నొక కంతయు కానవచ్చును. ఈ ద్వారమునకుగల యొనము పైపునిలువు రాయిపై నొకశాసనముగలదు. ఆశాసన మొకప్రక్క నే చెక్కబడియున్నది. దానియక్షరములు చాళుక్యకాలపు అక్షరముల బోలియున్నవి. కుడిప్రక్కన గలకంతకు వద్దముగా వేయబడిన అరుగు పైనగూర్చుండుటకు మఱియొక శాసనము గాన వచ్చుచున్నది. మేము చూచునప్పుడిని మా [illegible] అక్షరములు [illegible] ఈ శాసనము పదిహేను పంక్తుల ఆక్షరములను ఉన్నవి యున్నట్లు మా డైరీలో వ్రాసుకొన్నాము. అది త్రిభువనమల్లుని [illegible] చూపిన [illegible]. త్రిభువన మల్లుడు [illegible] శాసనము [illegible] ఇంతవరకు కోటయొక్క నగ్నమును మేము చూచినది చూచినట్లు వర్ణించినాము.

భువనగిరిదుర్గము మహమ్మదీయుల కాలమున అనగా గోలకొండనవాబులకాలమున బహమనీలచే [illegible] కాకతీయుల కాలమున [illegible] సుప్రసిద్ధమగు [illegible] ఓరుగల్లు ప్రాంతమును జరిపాలించిరి [illegible] కాకతీయుల కాలమునకు ఒక యుద్ధకాలమునకు ముఖ్యమగు దుర్గము [illegible] భువనగిరి [illegible] నిర్మాణము [illegible] కట్టిన చిహ్నములు అని [illegible] విజయ [illegible] కోటయందు [illegible] కొన్ని రాళ్ళపై [illegible] యుగము [illegible] శాసనములు [illegible] కొన్ని [illegible].

ఈయుగరి కోటగోడలపై వేయబడిన రాళ్ళలో పెక్కులు చెక్కుడువిజ్ఞానము, కళాకౌశలము [illegible] విగ్రహములు [illegible] కోటగోడలలో [illegible] కట్టబడినవి [illegible] బయలుపడి కానవచ్చుచున్నవి. [illegible] దేవాలయములు [illegible] కోటగోడకు [illegible] విద్యార్థి [illegible] కోటపైకి [illegible] దక్షిణభాగమున [illegible] చిన్నముఖద్వారము [illegible] పెద్దగోడను [illegible] పోవుదారి [illegible] అమట్టి [illegible].

గవర్న మెంటు హాస్పటలు డాక్టరులుండు వసతిగృహములవెనుకనే కొన్ని యిండ్లు [illegible] కట్టబడియున్నవి. అమట్టికోటలకు లోపలిభాగమున నెక్కిపోతే కనబడదనేకాకండనకోవటు [illegible] అంచుకొని ప్రస్తుతము కోటను జూచపోవువారు ఎక్కు ప్రదేశము శత్రువులు కంటపడకుండునట్లు [illegible] యిప్పుడున్నంత సులభముగా పైకిపోవుదారి యేర్పడి యుండదుకదా! ప్రస్తుతమింతటితో నీవ్యాసమును ముగించి మఱియొకసారి దాని పూర్వచరిత్ర వ్రాయబయలుదేరెదను.

ఎం. ఎస్. ఆనిగారిని న్యాయస్థాన వృత్తినుండి తొలగించుట

నాగపూరు న్యాయాధికారుల నిర్ణయము.

శ్రీయుతులు నిరోలి, గ్రిలిగాస్, అడిషనలు జుడిషియలు కమిషనరులు యోటులు నివాసులగు ఎం. ఎస్. అనిదానిగార్లను న్యాయవాద వృత్తినుండి సస్పెండు తాత్కాలికముగ తొలగింపుడు ఉత్తరువు గావించిరి. వారిపై లీగలు ప్రాక్టిషనర్సు ఆక్టుప్రకారము చర్య నైకొనబడుచున్నది.

గాంధీమామ చెరసాలనుండి వ్రాసినలేఖ

లండనులోని బీదవారి బిడ్డలకు మహాత్ముడు లేఖ వ్రాయుట

చెరసాలనుండి మీకు ఉత్తరము వచ్చుట చిత్రముగా నే కనబడును గాని నేను చెరసాలలో నుండినను నేను ఖైదినని దలచుటలేదు.

ఆనాడు మధ్యాహ్నము మనమందరము కలసి మాట్లాడినపుడు మీరు నాప్రశ్నలకు చురుకుగా జవాబు చెప్పినారు. ఆవిషయమును గూర్చియును మిమ్ముల గూర్చియును నేను తరుచుగా తలచుచునేయుందును. మీరు నాకిచ్చిన బహుమతులకు మీకు వందనము. తెలుపుచు ఉత్తరము వ్రాయుటకు ఇదివరకు నాకు వీలుకుదిరి కలుగలేదు గాన నిపుడీ చెరసాలనుండి వ్రాసితిని. ఆ బహుమతులను ఆశ్రమములోని పిల్లలకియ్యవలెనని నేను కోరుచుంటిని గాని నేను ఆశ్రమమునకు పోగలిగి యుండలేదు.

గాంధి మామా అని మీరందరు పిలుచుచుంటిరో వాడు మిమ్ముల నందరిని ముద్దుపెట్టుకొనుచున్నాడు,, అని గాంధి మహాత్ముడు వ్రాసెను.

గాంధి మహాత్ముడు రౌండు టేబిలు సభ నిమిత్తము లండను వెళ్ళినపుడు ఈస్టు ఎండు (బీదలు నివసించు ప్రాంతముల)లో మారియలు లెష్టరు కన్యగారి కింగ్సులే హాలులో బసచేసెను. అపుడు అచటి బాలురతో కలసి మెలసియుండెను. పెద్దవారిలో చాలమంది మహాత్మునకు మిత్రులైరి.

బిడ్డలు, రాజకీయ నాయకులైనను, గాంధి మహాత్ముని తలపుగా ప్రేమతో చూచుచు అనుకొనుచుండిరి. గాంధి మామ సహోదరులము మేమని.

గాంధిగారికి యిచట చాలమంది మిత్రులు కలరు. గాంధిగారికి ఉత్తరములను వ్రాయుచునే యుందురు. కొన్ని రాజకీయములను గురించి గాంధిగారితో మిత్రులు యినాటి మిత్రులు గాంధిగారికి ఏమియును వ్రాయవలయును. వారి యందు గాంధిగారి సానుభూతి కలవారనుటకు సందియము లేదు. మారియలు లెష్టరు కన్యగారు లండనులో [illegible] చెప్పిరి.

నెల్లూరు.

అరెస్టులు

నెల్లూరు, జూలై ౯వ:—

[illegible] సుందరరామిరెడ్డి, సుబ్బారావు బలరామిరెడ్డి, [illegible] సుబ్రహ్మణ్యంరెడ్డి చెముడి సుందరరామిరెడ్డి, వేమిరెడ్డి శేషరెడ్డి, [illegible] సుబ్బరామిరెడ్డి, [illegible] మురుకూరు సుబ్బారావు కృష్ణయ్య, [illegible] రామచంద్రయ్య, [illegible] ౨౫ [illegible] ౨౧ [illegible] ఖైదుచేసిరి.

[illegible] విడుదల

శ్రీయుత సుబ్బారావు [illegible] రెడ్డిగారిని [illegible] విడదలచిరి.

(ఆంధ్ర)

(౨వ పేజీ తరువాయి)

...సాంపల్లిలోని జనానా కాలేజియొక్కయు, ...బియా బాలికా పాఠశాల యొక్క ... వ్యయము ఎంత? ఫలితము లేపాటివి?

...) ఉర్దూ యూనివర్సిటీ సిద్ధము చేయించు విషయములో తగిలిన వ్యయము ఎంత.

౨౦) మన విద్యాశాఖలో కలాశాలవిద్య ఉన్నతవిద్య ప్రారంభవిద్య వీని వ్యయములు విద్యాశాఖావ్యయములలో నూటికి ౨౫ చొప్పున నున్నవికదా; హిందూదేశములో ఎక్కడనైనను ప్రారంభవిద్యకు ఎక్కువ ఖర్చగుచున్నది; ఇచ్చట అట్లు కాకుండుటకు తాలీమాతు నాజముసా॥ ప్రత్యేక కారణములు చూపగలడా

౨౧) చదువుకొను విద్యార్థులు తక్కువగా ఉండియు ఉపాధ్యాయులకు సహాయము చేయునుద్దేశముతో పెద్ద పెద్ద జీతము లిచ్చుచున్నారని మాకు తెలియును. ఈ కారణము వలననే కాలేజుల మీదను హైస్కూళ్ళ మీదను ఎక్కువ ఖర్చగుచున్నది. ఈ అనవసర వ్యయములను తగ్గించి ప్రారంభ విద్యకై ఖర్చుచేసినచో ఎక్కువ బాగుగనుండదా?

నోటు:— దేశము బయటనున్న సంస్థలకు ... యము యొక్క వివరములు జాగీర్దారు సంఘ ములవారి క్రిందివిధముగ చూపియున్నారు.

సంస్థ పేరు	సహాయద్రవ్యము
౧ ముస్లిం హైస్కూలు అంబాలా	రు ౨౬౦౦
౨ ఇస్లామియా ,, కటక్	౭౦౦
౩ తక్మీలుతుల్ ఇస్లాం ఫరుఖాబాదు	౭౦౦
౪ అంజుమనె దోహా, పంజాబు	౧౯౦౦
౫ మదరసే సఫీనా, ఆగ్రా	౧౭౫౦
౬ డాక్టర్ ఇక్బాలుగారి దాయిరతుల్ మొఆరిఫ్	౨౩౩౪
౭ నాగపురము హైస్కూలు	౩౫౦౦
౮ ఇస్లామియా ,, భావల్పురము	౧౪౦౦
౯ ,, అంబూరు మద్రాసు	౧౪౦౦
౧౦ అంజుమనె ఇస్లామియా అమృతసర్	౧౪౦౦
౧౧ ముస్లిం యూనివర్సిటీ	౭౦౦౦
౧౨ బాలికా పాఠశాల అలీగఢ్	౨౧౦౦
౧౩ మదరసె హిదాయత్ ఇస్లాం మాలెగాం	
౧౪ మదరసే ... ఇస్లాం కడప	౭౦౦
౧౫ ఇస్లామియా బరేలీ	౨౬౦౦
౧౬ ముఫీద్ ఉల్ ఉలూం రాంపురము	౭౦౦

(సమాప్తి)

ఈవిధముగా జవాబు మన ప్రభుత్వమువారికి జాగీర్దారుల సంఘమునుండి పంపబడినదట. ఇంతవరకు, అసలు విషయమునకు జవాబులేదు. విచిత్రము. ప్రభుత్వమువారు ముందేమి ఆజ్ఞ యిచ్చెదరో చూడవలయును.

ఒక ఆదిహిందువు ఆర్యసమాజములో చేరుట

రామసైనిక క్షత్రియకులము (ఆదిహిందువు) నకు చెందిన ఎర్రమ్ కె. వీరయ్య పురప్పు కె. వి. ఎర్రమ్ గారు సింగరేణి కాలరీలయందొక ఉద్యోగము చేయుచుండిరి. వీరు గత ఆదివారమునాడు శాస్త్రోక్తముగా యజ్ఞోపవీతమును దాల్చి, ఆర్యసమాజములో చేరిరి. ఈ సంస్కారము శ్రీ కృష్ణారావు బి. ఎ. బి. యల్ గారి గృహమునందు సికిందరాబాదు ఆర్యసమాజమువారి సాక్ష్యముతో జరిగెను.

సౌందర్యవిలాసము

ఏమంటే నేను గ్రంథవిమర్శనం చేయదలంచుకోనలేదు. అంతటి పాండిత్యము కూడాను లేదులెండి. బాలకుల దురవస్థ చూడలేక నాలుగు ముక్కలు వ్రాస్తున్నా. సికింద్రాబాద మెస్. పీ. జీ హైస్కూలులో సౌందర్య విలాసమనే పుస్తకం ప్రవేశమైనది. గ్రంథకర్త కవిరత్న అష్టావధాని మేడిపల్లి లక్ష్మీకాంతంగారు ఆబడిలోనే తెలుగుపండితులుగా ఉన్నారు 99 పేజీలు. కాగితం చాలా పలుచని దగుటవ్లత అచ్చుఅంత విశదముగా లేదు. చరిత్రాత్మక నవల. భావనాకల్పిత వర్ణనము ఈ పుస్తకం మొదటిభాగమునుంచి ఐదోభాగం వరకు చదివేట్లు ఏర్పాటైనది. ఈ గ్రంథమును పఠనీయగ్రంథ నిర్ణాయక సభవారు ఆమోదించరా అని ప్రశ్న. అలా ఆమోదించి ఉంటే అన్నిస్కూళ్లలో ప్రకాశించుతూ ఉండేదే. దీనివెల ఒక రూపాయి అని పుస్తకము మీదనే ఉన్నది. కాని మొదటి రెండుభాగముల వారికి ఎనిమిదణాలకు, పైతరగతుల వారికి ఒకరూపాయకు విక్రయమవుతుంది ఈ చిత్ర మేమిటో తెలిసిందిగాదు. శైలి మన హైదరాబాదులోని తెలుగువిద్యార్థుల అందుబాటులో లేదు. ప్రథమ ప్రకరణం ఓ శ్లోకంతో ప్రారంభమై ఉన్నది.

శ్లో॥ ఔదుంబరాణి పుష్పాణి
శ్వేత వర్ణంచ వాయసం
మత్స్యపాదంజలేపశ్యే
న్ననారి హృదయస్థితం॥

స్త్రీహృదయ రహస్యం గ్రహించుట మసాధ్యమనే విషయం బాలకులు చిన్నతనంలోనే గ్రహించవలసిందేనా? వారి హృదయక్షేత్రములలో యిటువంటి దుర్బీజములను నాటినట్లయితే నేలాంటి ఆలోచనలు ఆశయములు ఉద్భూతము కానున్నదో గ్రహింపవలసి ఉన్నది. మొదటిపుటయందు ప్రభాతం వర్ణించడమైనది. అదే జీ సంపూర్ణంగా నిర్మూలించితే బాగుండేదని నాఅభిప్రాయము. శైలి విద్యార్థులు సులభసాధ్యంగా గ్రహించ్చేవిధంగా లేదు. విషయమూ కలికత్వము. దానిలోని ఓ కొత్తైలింది చూపిస్తా ...న్నాను"......యధరామృతంబుల ద్రావి త్రావి తన్మాధుర్య మత్తచిత్తులై కనుగానకుండినరు యించించుచు దాదాపున కరుదెంచి, డాగిదాగివేయు పచ్చవిల్తు బాణపుంజముల కోర్వశక్య చతురశీతి బంధసఖరంతకేళీపరిరంభణాద్యనేకకామశాస్త్రి ప్రకారంబుల నవిలి గ్రీడించు కేళీవినోదుల జిగు జెమటల... ...."ఈ మన్మథావస్థలు ఏడెనిమిదేండ్ల బాలకుల, నిష్కళంకమైన ఆలోచనలో దూర్చటం సమంజసంగా ఉంటుందా చెప్పండి.

గ్రంథకర్త తమ శీర్షిక క్రింద మహాకవి కొక్కొరి నారాయణరావుగారి విరచితంబైన ఓపద్యాన్ని వ్రాశారు.

కం॥ చెడుశకునము చెడుకలయును
జెడుపాయమును, జెడుగ్రహంబు జెడుస్నేహంబున్
జెడుపోత్తము నిజముగఁ దమ
చెడుతనము జూపకుండ జెందవు తృప్తిన్.

చెడుపొత్తము చెడుతనముఁ జూపునని వ్రాయుచు చెడుదారులలో బాలకులను నడిపించటం న్యాయసమ్మతంగా వుందా! ఇది ధర్మమేనా? ఇంకా గ్రంథకర్త యిట్లను చున్నారు. "నవరసములందుత్కృష్టమైన శృంగార రసప్రాధాన్యముగను వ్రాయబూని .. .." ఇటువంటి శృంగార రసభూయిష్ఠమైన గ్రంథరాజము ఉన్నతాశయములయందు దారితేరవలసిన భారతి చిరుతల కుగ్గుపాలుగా జేయుట యెంత విరుద్ధమని వేరే చెప్పవలసిన పనిలేదు. ఏదో గ్రంథకర్తగారు స్వలాభాపేక్షచేత యీపనికి జేరపడ్డా కొందాము; పాఠశాలాధికారులు ఏంచేస్తున్నారు? కుక్కిరి మనక కూర్చున్నారా. ఎంచేతనో గ్రహింపు రాకుండా ఉంది. ఇకనైన కొంత శ్రద్ధవహించి విషయములు గ్రహించెదరని నమ్ముచున్నాను.

ప్రేక్షకుడు

గ్రామ పునర్నిర్మాణము.

గతవారం నడచిన రీతిగనే బాలికల కొడవ సమావేశము 17/7/32 ఆదివారం సాయంకాలము 31/2 గంటలకు పాఠశాల మందిరమున శ్రీమతి జానకమ్మాళ్ గారి అధ్యక్షతక్రింద జయప్రదముగా జరిగెను. వీరు అనారోగ్యముగా నున్నను బాలికల కోరిక ప్రకారము ఈ పదవిని దయతో యంగీకరించిరి. నాటిసభకు శ్రీమతులగు నరసింపల్లి సుందరమ్మ జానకమ్మగార్లును తదితర స్త్రీలు విచ్చేసి బాలికలను ప్రోత్సహించిరి. ఇరువురు బాలికలు ప్రారంభమున దైవప్రార్థన సలిపిరి. శ్రీమతి కె. వెంకటరమణమ్మగారు అధ్యక్షురాలిని యెన్నిక విషయమై ఉపపాదించిరి. శ్రీమతి జయలక్ష్మిగారు బలపరచిరి. శ్రీమతి మాడపాటి మాణిక్యమ్మగారు గ్రామనివాసము గూర్చియు వానినిపునరుద్ధరించు నావశ్యకతను గూర్చి గంభీరోపన్యాసమును గావించుచు గ్రామనివాసమువలన లాభములు మొదలగు వానిని గురించి చక్కగా తమ యభిప్రాయముల దెలిపిరి. శ్రీమతి కనకవల్లి అమ్మాళ్ గారు విమలాదేవిగారు ఇందిరాదేవిగారు మున్నగువా పురనివాసమే శ్రేష్ఠమని వాదించిరి. శ్రీమతి సరస్వతీదేవిగారు గ్రామనివాసమే శ్రేష్ఠమనిరి. శ్రీమతి వెంకటరమణమ్మగారు గ్రామనివాసము పురనివాసము రెండును మానవునికి ఆవశ్యకమని వాదించిరి.

అటుపిమ్మట మూడవభాగము విద్యార్థినులగు రేణుకాబాయి కస్తూరిబాయిగార్లు పుర నివాసలాభములగూర్చి చక్కని చిన్న చిన్న వ్యాసములు చదివిరి. ప్రధానోపాధ్యాయులగు శ్రీయుత నారాయణరావుగారును శ్రీవడ్లకొండ నరసింహారావుగారును పురనివాస గ్రామనివాస తారతమ్యములను చక్కగా విమర్శించి బాలికలకు బోధించిరి.

శ్రీ. కె. వేంకటరమణమ్మగారు కృతజ్ఞతావందనము లర్పించిరి. తదనంతరము సభ ముగిసెను.

స్త్రీ విశేషిణి.

గోలకొండ పత్రిక

అంగీరస నామసం॥ ఆషాఢ బ॥ ౧౩

శనివారము

ఈ కాలపు విద్య

"University life does more harm than good to most men"

"విద్యాపీఠములందలి చదువు వలన అనేకులకు లాభముకన్న నష్టమే హెచ్చుగా కలుగుచున్నది"

మాక్డొనాల్డు మంత్రి

సుమారు ౧౩ సంవత్సరములనుండి మన దేశనాయకుల దృక్పథము మారుచున్నది. ౧౯౧౯వ సం॥లోనే మహాత్మా గాంధీగారు ఇంగ్లీషు విద్య వలన లాభము లేదనియు అది గులాములను సిద్ధము చేసినదనియు, ఇంగ్లీషు రానట్టి కబీరు, దయానంద సరస్వతివంటి వారే దేశమున మహత్కార్యములు చేసిరనియు, ఇంగ్లీషు వచ్చిన తిలకు, రామమోహన రాయలవంటి వారు ఇంగ్లీషు మూలముననే యింత గొప్పవారు కాలేదనియు బోధించుచు ఇంగ్లీషు పాఠశాలలను (బాయికాట్) నిషేధించ వలెనని బోధించిరి. రవీంద్రనాథ ఠాకూరుగారీ సిద్ధాంతముల నంగీకరింపక పోయిరి. ఇప్పుడు ౧౩ సంవత్సరముల యనంతరము ఆనాడు గాంధీజీ కనిపెట్టిన తత్వమునే నేడు ప్రఫుల్ల చంద్రుడు కనిపెట్టినాడు. ఈ ప్రఫుల్లునికి మొదలు గాంధీగారి ఖద్దరునందు విశ్వాసము లేక తర్వాత స్వానుభవముచేత దాని యందు భక్తి ముదిరి నాటినుండి నేటివరకు ఖద్దరు ప్రచారములో గాంధీ తర్వాత నగ్రగణ్యుడయ్యెను. ఇప్పుడు గాంధీగారి రెండవ తత్వములో వారికి కొంత సమాధానము కుదిరినట్లు కనబడుచున్నది.

నిజముగా ఇంగ్లీషు విద్యవలన మనకు లాభమున్నదా? ప్రస్తుత విధానము వలన జనుల కార్థికముగ నేమైన లాభము గలదా యను నంశము నాలోచింప దగినది.

మెకాలేసుమారు ౧౦౦ సంవత్సరముల క్రిందట నింగ్లీషువిద్యనే మన దేశస్థులకు నేర్పించవలెనని బ్రిటిషు ప్రభుత్వమువారికి (minutes) సిఫారసు చేసెను. నాటియందు దేశములో ఇంగ్లీషువారలను హిందూస్థానీలకు స్వరాజ్యము గాని వైకుంఠము (Heaven) గాని దొరకునని గాదు. అంగా ఇహపరములకా ఇంగ్లీషు పనికి రావలెనని వారి యభిప్రాయము కాదు. వారి దృష్టిలో మన జనులు దుబాషీ (ద్విభాషీ)లుగా తయారగుటయే ప్రధానముగా నుండెను. ఇంతటి యాసేతుసీతాచల పర్యంతము వ్యాపించిన సామ్రాజ్యమును నడుపుటకై గుమాస్తా లవసరముండిరి. ఆపనికై యింగ్లీషు యజమానుల పద్ధతులను అర్థముచేసికొని వారు చెప్పినట్లుచేసి వారికి జనుల భావములను [illegible] చేసి వారిభావనములు జనులకు చెప్పుటకై [illegible]

౨౦ యేండ్లక్రిందటి కాలమువరకు మెట్రిక్ పరీక్షనిచ్చిన వానికి ౧౦౦ రూపాయల జీతము దొరకుచుండెను. ఇది ఆశాజనకముగా నుండెను. అందుచేత బ్రాహ్మణులు తమ పెద్దలు శతావధానమో, శ్రాద్ధమంత్రాలో చెప్పి రాజులవద్ద సంపాదించిన మడి మాన్యములమ్మి ఇంగ్లీషు చదివిరి. ఇతర జాతులవారు స్వవృత్తులను మరచిపోయి ఏ బీ సీ డీలు చదివిరి. వ్యవసాయకులు ఎద్దుపేరు మరచి బుల్ అనజొచ్చిరి. నాగలి పట్టుటమాని కలముతో గీయుట నేర్చుకొనిరి. చదివిన వానికన్న చాకలి మేలన్న సామెతలో, నిజము నిరూపించవలెనని తుదకు చాకలవారుకూడ బట్టలతో బండలు పగులగొట్టుట మానిరి.

ఇట్లు

"అంతా కవులము గామా
అంతంతకు కందపద్య మల్లగలేమా"

అన్నట్లు ప్రతివాడును స్వవృత్తిని వదలి ఇంగ్లీషు నేర్చుకొనిరి. సర్కారీ ఉద్యోగములు కొద్ది; చదివినవారు ౧౦౦ అంతలు; ఇక యేమెదిక్కు. ౧౦౦ మందిలో ఒకనికే నౌకరీ. మిగత వారి గతియేమి? అదియే యిప్పటి ప్రశ్న!

కావున మేము పి. సి. రాయిగారి ప్రతివాక్యము కాదుకదా ప్రత్యక్షరముతో నేకీభవించుచున్నాము. ప్రతిగ్రాజ్యుయేటుతనకు నౌకరీకావలెననును. అతనికి గులాముగిరీ అనగా గుమాస్తాగిరి తప్ప యింకొకటి తెలియదు. దానికే తయారైనాడు. తక్కిన విద్యలు రావు. స్వతంత్ర జీవనోపాయములేదు. గాంధీగారిని ౧౯౨౧ సం॥పు అసహాయోద్యమములో గ్రాజ్యుయేట్లు గతేమి అని విచారింపగా "Break stones or Sweep Latrines" రోడ్ల మరమ్మతుకై రాళ్లనైన బగులగొట్టుడు లేక పాయఖానాల నూడ్చి బ్రతుకుడు అని సెలవిచ్చిరి. అంతదూరమేల పూర్వము మొగల్ చక్రవర్తుల కాలములో ఫార్సీ చదివినవారు హెచ్చైనతురకు నూనె దుకాణముల నె నెచ్చట జూచినను పార్సీల వాసనయే రాజ్యోచ్చుటచే "పడే ఫార్సీ బేచే తేల్" అను సామెత ప్రఖ్యాతమయ్యెను. ఎటులైనను నేటి "బీ ఏ" లును "యెమ్మే"లును "యల్టీ"లును సర్కారీ కచ్చేరీల ముందర పక్షులు కొట్టుచుకొనుచు కాని యేదో యొక స్వతంత్ర జీవనోపాయము చూచుకొందమను యాలోచన చేయనేచేయరు. అందుచేతనే రాయిగారు సెలవిచ్చినట్లు నేడు గ్రాజ్యుయేటు బజారు ధర ౨౫ రూపాయల వరకు గిరాకీ లేక మందమైపోయినది.

కావున ప్రకృతము నడుచుచుండు విద్యాపీఠములను విద్యార్థులును తమ దృక్పథమును మార్చుకొనవలసి వచ్చినది. మన ఉస్మానియా విద్యాపీఠము నిన్న మొన్ననే యేర్పడినదగుటచేత యితర విద్యాపీఠములను ననుకరించిన దదియుండియు నౌకరీ లేకున్నను నౌకరీ. ఒక విధముగా సంఘముచే నష్టమే! ఇంతలోపలనే యీ యుస్మానియాలో తయారగు విద్యార్థులనరకు ఫోర్డు మోటార్లవలె చౌకయయినదని పేరు పొందినది. ఇదే ధోరణిలో పోవుచుండిన మన ఉస్మానియా గ్రాజ్యుయేట్లు ఇటికెల భట్టిలో తయారగు నిటుకలవలె సులభముగా తయారగుదురు. వారికంతయే విలువయుండును. మన విద్యాపీఠమువారు పాఠమిక ఉన్నతవిద్యలకు తక్కువచేసి కాలేజీ చదువునకు మితిమీరిన ఖర్చు పెట్టుచున్నారు. అసువారికిగూడ ఇద్దరు బాలిక

ఏని భావమేమి తెలుపుతోంది

గష్టీ నిషాన్ కీర్తి

మూడునెలల పరిమితి దాటి

నేటికి ౧౫౩ దినములైనది.

లున్నను వారికై ౨౦ మంది ప్రొఫెసర్లను బెట్టి ప్రతి బాలికపై నెలకు నాలుగైదు వందల ప్రకారము ఖర్చుపెట్టుచున్నారని మాకు జ్ఞాపకము. కావున నికముందైనను ప్రాథమిక పాఠశాలలవైపునను నిర్బంధ విద్యవైపునను శ్రద్ధ వహింతురు గాక!

—

స్థానిక వార్తలు

చందాలు

వకీలు ప్రముఖులగు జనార్దనరావు దేశాయి రామాచారిగార్లు గౌళిగూడలోనున్న కర్ణాటక నృపతుంగ విద్యాలయమునకుగాను చందాలు వసూలుచేయుటకు మహబూబ్‌నగరు వెళ్లి ఈ క్రిందను దహరింపబడిన చందాలను పోగుచేసిరి.

శ్రీయుతులు. నారాయణరావుగారు వకీలు మహబూబ్‌నగర్	రూ. ౧౨౦-౦-౦
„ రంగారెడ్డి దేశముఖ్‌గారు	„ ౧౦౦-౦-౦
„ శ్రీనివాసరావుగారు, పేష్కారు	„ ౧౦-౦-౦
„ గోతూరు ఈరన్న సాహుగారు	„ ౧౦-౦-౦
„ హరిరామ్ సాహెబ్‌గారు	„ ౧౦-౦-౦
„ హరినారాయణగారు	„ ౧౦-౦-౦
„ చెన్నయ్యగారు	„ ౫-౦-౦

రూ ౧౬౦-౦-౦ ల జాబితా మరియొకటి కొలదిరోజులలో ప్రకటింపబడును. వకీలు నారాయణరావుగారు పైనుదహరించిన చందాలను వసూలు చేయుటలో మిక్కిలి తోడ్పడిరి.

సికింద్రాబాదులోని మరణములు

తేది ౧౭ మొదలు ౨౩ జులై ౧౯౩౨ వరకు

మశూచకములు. ఇతర జ్వరముల వలన	౪
శ్వాస కోశమునకు సంబంధించిన వ్యాధులవలన	౫
ఉదర రోగముల వలన	౫
ప్రమాదము. గాయములవలన	
ఇతర కారణముల వలన	౩౩
మొత్తము	౪౭

యక్షిణీదీపము ద్వారా ఉపన్యాసములు

హైదరాబాదు మశేరియా డిపార్టుమెంటువారు ఈ క్రింద సూచింపబడిన స్థలములయందు ఉదయము ౭ గంటలకు విషజ్వరమును గురించి యక్షిణీదీపము ద్వారా ఉపన్యాసములిచ్చెదరు.

౨౯వ షహరేవర్	శుక్రవారము	యాకతుపురం
౩౧	ఆదివారము	కమాటిపూర
౨౨	మంగళవారము	హుసేనిఆలం
౨౦	శుక్రవారము	దూద్‌బౌలి
౪వ మెహర్	బుధవారము	ఆలీజాకొట్ల
౭	„ శనివారము	కూచముజ్జిన్‌జాంగ్
౧౦	„ శుక్రవారము	బొరాగల్లి
౧౨	„ ఆదివారము	బేగంబజారు

గ్రంథాలయోద్యమము

నైజాం కళాశాలాయందు బి. ఏ. పరీక్షయం దుత్తీర్ణులై ఉన్నతరగతు లుత్తీర్ణులుగా చేరిరి. ఈ సంఘముయొక్క ఉద్దేశ్యములనగా, ఈ కళాశాలయందు ఒకప్పుడు విద్యార్థులుగ నున్నవారందరకు వలసిన ద్రవ్యసహాయము చేయుట వ్యాఖ్యానరంగ వినయములను, మరే విషయములను చర్చించుట ఈ సంఘమువారి ఉద్దేశ్యము కొను. ఈసంఘ కార్యాలయము చార్మినారులో మాగ్ని అక్బర్ హసన్ సాహెబ్ గారి ఇంటి యందున్నది.

పశుహత్య వలదని ప్రచారము

౨౫-౭-౩౫ వ తేదీ సాయంకాలము. దక్కను మానవ సేవాసమితి కార్యదర్శియగు దత్తాత్రేయ శర్మగారును, మరికొందరు సభ్యులును తిరుమలగిరికి మోటారుమీద వెళ్ళిరి. అక్కడ మాతపూజ జరుపుటకు ప్రయత్నములు జరుగుచుండెను. సమీప గ్రామములనుండి, మాతపూజను సేవించుటకై యాత్రికులు వచ్చుచుండిరి. మానవ సేవాసమితి సభ్యులు పురజనులచే గౌరవింపబడిన తరువాత పట్టణముయొక్క నడిమి భాగమునకు వెళ్ళిరి. అక్కడ పండితులు, పామరులు, హిందువులు, ఆది ద్రావిడులు సమావేశమై యుండిరి. శ్రీ సామాన్యా పురావు హిందూమతము ప్రపంచమతములలో కెల్లమిగుల పురాతనమైనదనియు, అది క్రిమికీటకాదులకైనను బాధ కలిగించరాదని ప్రబోధించు చున్నదనియు సభవారికి విన్నవించిరి. హిందువులయొక్క పవిత్రమైన వేదములు ధర్మ సిద్ధాంతములతో నిండియున్నవనియు, నోరులేని జంతువులను దేవాలయములందు హింసించుట కూడదనియు వారు సెలవిచ్చిరి. ధనవంతులగు హిందువులు మాత్రము స్వల్పవిలువగల వస్తువులను సమర్పించుచుండ, దిన బత్తెమునకైనను సంపాదించుకొనలేని తక్కువజాతి హిందువులు ఎక్కువ కిమ్మతుగల యాటపోతులను మాత్రం కర్పించుచుండిరని నుడివి శ్యామారావుగారు ఉపన్యాసము చాలించిరి. తరువాత ఆరేచ స్వారాయణగారు ఉపన్యసింపబోయిరి. వీరు పశుహత్య వలదని, అనేక హిందూ గ్రంథముల సహాయముతో, బోధించిరి. ఈ విధముగా అనేక స్థలములయందు జీవహింసజరుగరాదని మన్ని వేయుమని పురజనులను ప్రబోధించిరి. ప్రప్రథమమున తరువాత అపుర వాసి ఒకడు వీరిని అల్పాహారమున కాహ్వానించెను. ఈవిషయమునుగురించి హిందీ తెలుగు భాషలలో ప్రతులు ప్రజలకు పంచిపెట్టబడెను. ఈ సేవాసమితి సభ్యులు కొలదిదినములలో అమ్మగూడ వెళ్ళనున్న తెలియుచున్నది.

రైల్వే ఉద్యోగస్థులయొక్క ప్రత్యేకసభ

౨౮వ తేదీ సాయంత్రము ౫ గంటలకు బారిస్టర్ వి. వి గిరి గారి అధ్యక్షత క్రింద జెమ్ షెడ్ హాలునందు రైల్వేలో పని చేర్చుకొను వారియొక్క ప్రత్యేక సభ జరిగినది. ఈ సభకు శ్రీయుతులు వి. ఆర్. కొలప్ప, బాఖ్లే, డి. టి. రావు, గురుస్వామి గార్లు మొదలగుప్రముఖులు విచ్చేసిరి 100కి75 హైదరాబాదు ఉద్యోగస్థులు [illegible] సంఘము నందు సభ్యులుగా చేరినారు ఈసభయందు సభ్యులైరి. శ్రీయుత వి. ఆర్. కొలప్పగారు వీరికి సాధ్యమైనంత సహాయము చేయుదునని వాగ్దానము చేసిరి

తరువాత ఉపన్యసించిన గురుస్వామిగారు నైజాం సర్కారువారి రైల్వేలో పని చేర్చుకొను వారికిగల లోపములను నిరూపించిరి. ఉద్యోగస్థులయొక్క ప్రస్తుత స్థితియు ముందు రానున్న [illegible] భాగుచేయుటకై చేయవలయునని వారునుడివిరి గత సంవత్సరమువరకును బెంగాల్ నాగపూర్ రైల్వేలో పనిచేయుచుండినవారికి నైజాం రైల్వేలో [illegible] ఉండెడిది. ఉద్యోగస్థులకు [illegible] నిప్పించుచుండిరి. ఉద్యోగస్థుల [illegible] చెప్పి గురుస్వామిగారు ఉపన్యాసము ముగించిరి

ఉద్యోగస్థులు తమయొక్క సంఘగణముల చేతను పన్ని తమయొక్క అధికారులను మెప్పించవలెనని డి. టి. రావుగారు చెప్పిరి. ఉపన్యాసము [illegible] మరల వచ్చెను. [illegible] ఏర్పాటు చేసినందుకు ఉద్యోగస్థులయొక్క విద్యాభ్యాసముకొరకు, తగ్గినను విరివియైన [illegible] చెప్పి డి. టి. రావుగారు ఉపన్యాసము చాలించిరి.

స్త్రీల సహాయార్థము

[illegible] స్త్రీ సంఘమువారి యొక్క [illegible] రాణీదేవి-

గారు 29 వ జూలై శుక్రవారమునాటిసాయంత్రము 6-30 గంటలకు చాదర్ ఘాట్ నందలి సెంట్ జార్జి గ్రామరు స్కూలు భవనమునందు, భారతదేశపు ఆటపాటలనుగురించి ఉపన్యసింప దయతో నంగీకరించిరి. జనానా స్త్రీలకు తగిన ఏర్పాట్లు చేయబడును. టిక్కెట్లు స్కూలు భవనముదగ్గర విక్రయింపబడును. (రూ ౯, ౪, ౨, ౧) గ్రామరుస్కూలు ప్రధానోపాధ్యాయులగు ఫిలిప్సుగారు కరుణయతో ఈకార్యమునకు తమస్కూలు భవనము నొసంగిరి.

హాషిమీగారి చరిత్ర

హాషిమీగారి చరిత్రయందలి కొన్ని భాగములను ఆక్షేపించుచు వార్తాపత్రికలలో ప్రకటింపబడిన వ్యాసములను ప్రభుత్వప్రకటనశాఖ డైరక్టరుగారు పోగుచేయు చున్నారు. చర్యతీసికొనుటకై అట్టివ్యాసములు విశ్వవిద్యాలయాధికారులకు పంపబడును.

వక్తృత్వపోటీ

గతవారములో రెడ్డిజనసంఘము పక్షమున రెడ్డివిద్యాలయ భవనమునందు ఇంగ్లీషులో వాగాటి పోటీ జరిగెను. వివేకవర్ధని పాఠశాలలోని ఉపాధ్యాయులగు మెహన్ గారు అధ్యక్షులుగనుండి యమ్. హనుమంతరావు ప్రతాపరెడ్డి కె. యస్. శర్మగారలు పరీక్షకులుగ నుండిరి. వార్తాపత్రికలు వాటికి ప్రజాభిప్రాయముపైగల శక్తి నిగురించి ఉపన్యసించిరి ఎ. బి. నరసారెడ్డిగారు మొదటివారుగాను ఉమాపతిరావుగారు రెండవవారుగను తీర్పు చేయబడిరి.

నూతనవిద్యాలయ జిమ్ఖాన

గుల్బర్గాలోని నూతనవిద్యాలయము యొక్క యాజమాన్యసంఘోద్యోగులను ఎన్నుకొనుటకై పి. కిషన్ రావు వకీల్ గారి అధ్యక్షతక్రింద గుల్బర్గాలో నొక బహిరంగసభ జరిగెను. ఆసభయందు మహబూబ్ షాహీ మిల్లుల ఏజంటగు సేట్ వన్నా లాల్ అధ్యక్షుడుగను సేఠ్ లక్ష్మయ్యసాహుజగిగారు ఉపాధ్యక్షుడుగను మాధవరావు ఆలందకార్ గారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి. పి. కృష్ణరావుదేశాయి యస్. వి. హాటాలికర్ ,టి.పి. దేవల్ గోంకర్ నాయుడు, జీవబల్ రావు ఆలందకర్ ,వి. యస్. వెలింకర్ గార్లను సభ్యులుగ నెన్నుకొనిరి.

విగ్రహములను ప్రతిష్ఠించుట

25 వ తేదీ ఉదయం 9 గంటలు మొదలుకొని సాయంత్రము 9 గంటలవరకు లాల్ దరవాజలోనున్న గోపాల కృష్ణాలయమునందు విగ్రహములనుప్రతిష్ఠచేసిరి. సుమారు 300 ల ప్రజలు అత్యుత్సాహముతోవచ్చి స్వామివారి ప్రసాదమును పుచ్చుకొనిరి.

ఖురానుయొక్క భాషాంతరీకరణము

పవిత్రమైన ఖురాను గ్రంథమును గురుముఖిభాషలోనికి తర్జుమా చేయుటకు నిజాము ప్రభుత్వమువారు 30,000 రూప్యములు వెచ్చించుచున్నారను వార్త నిరాధారమైనదని తెలియుచున్నది.

హైదరాబాదు యువరాజులు

[illegible] దుర్రెషెహ్వార్ రాణిగారు జూలై ౨౪ వ తేదీ సాయంత్రము సహ్యాద్రి [illegible] చేసిరి. [illegible] ఇస్మాయిల్ గారితో [illegible] మహారాజా గారి ప్రధానకార్యదర్శియగు యమ్. [illegible] రావుగారు [illegible] యమ్. శ్రీనివాసాచార్యులు గారును [illegible] దివాన్ [illegible] [illegible] కౌన్సిల్ నకు వెళ్ళిరి.

హైదరాబాదు భూగర్భశాస్త్రజ్ఞుడు గొప్ప శాస్త్రవేత్త అని బిరుదు వహించుట

సి. మహాదేవన్ గారికి మదరాసు విశ్వవిద్యాలయాధికారులు గొప్ప శాస్త్రజ్ఞుడని గౌరవిస్తు డి. యస్. సి బిరుదమునొసంగిరి. వీరు ప్రొఫెసర్ సి. వి. రామన్ గారి యాజమాన్యము క్రింద పరిశోధన చేసి యుండిరి. బొగ్గుయొక్క ఉత్పత్తిని చర్చించుచు వీరొక గొప్ప వ్యాసమును వ్రాసిరి. సి. మహాదేవన్ గారు కొంతకాలము మదరాసు విద్యాలయ పరిశోధనా పండితులుగ పనిచేసి యుండిరి. ౧౯౩౧ వ సంవత్సరము విద్యార్థులకు బహుమానముగా వీరికి వాన్ హంబోల్డ్ స్కాలర్ షిప్పు ఇవ్వబడెను. గాని, వీరికి హైదరాబాదు భూగర్భశాస్త్ర శాఖయందు పనిచేయుట ఇష్టములేక నిరాకరించిరి. భూగర్భ శాస్త్రజ్ఞులు గొప్ప శాస్త్రవేత్తలని మదరాసు విశ్వవిద్యాలయము వారిచే బిరుదు పొందుటలో మహాదేవన్ గారు మొదటివారు. జియోఫిసుప్స్ శాస్త్రమునుగురించి వ్యాసము వ్రాసి. హిందూదేశ విశ్వవిద్యాలయములనుండి బిరుదుపొందిన వారిలోను వీరే మొదటివారు.

తిలకు స్మారకనిధి

లోకమాన్య తిలకుగారి స్మారకనిధిక్రింద ఇదివరకు సమకూడినసొమ్ముకు తగిన స్మారక చిహ్నమును ప్రతిష్ఠాపించుటకై కాలియుండినందున ఈ నిధికి దానమొసగిన మహాశయుల యభిప్రాయములను తెప్పించుకొన వలయునని ౨౨ జూలై ౧౯౩౫ నాడు సమావేశమైన సభలో తీర్మానింపబడినది.

కమిటీ వారియోచనకై ఈ క్రింది సూచనలు వచ్చియున్నవి:—

(౧) రంగువేయుట, అద్దకము, క్యాలికో ప్రింటింగు మున్నగు చిన్నపృత్తిపనుల నేర్పుటకై యొక తరగతిని ఏర్పరచి సాధ్యమైనంతవరకు దాని రాబడిమూలముననే అది నడచునట్లు చూడవలయును. విద్యార్థులకు పని నేర్పుచుకంట్రాక్టుపద్ధతిని పనులు చేసికొనుచుండవలయును. ప్రారంభవ్యయములకై నిధినుండి రెండువేలనుండి మూడువేలవరకు ఇయ్యవలయును. దీనితో పనిముట్లు కర్మాగారమునకై శాల ఏర్పరచవలయును. తక్కువపడినచో మిగలనిధి మీదవచ్చు వడ్డీనుండి చెల్లించ వలయును

(౨) ఈ ద్రవ్యమును లోకమాన్యతిలకు హాలును కట్టించుటకై వివేకవర్ధని పాఠశాలవారికి అప్పగించవలయును.

(౩) మూడువేలనుంచి నాల్గువేలవరకు వివేక వర్ధని పాఠశాలకు ఇచ్చి వృత్తివిద్యకై యొకతరగతి (Class) నేర్పరచునట్లు చేయవలెను మిగతనిధి మీదవచ్చు వడ్డీనుండి నెలకు ౨౫ రూపాయలచొప్పున పై తరగతికొరకు సహాయద్రవ్యము (Grant) ఇవ్వవలయును.

(౪) వివేక వర్ధని పాఠశాలలోని యొక విద్యార్థికి నెలకు ౨౫ చొప్పున విద్యార్థి వేతనమిచ్చి విక్టోరియా టెక్నికల్ ఇన్ స్టిట్యూట్ బొంబాయికి గాని కాశీ హిందూవిశ్వవిద్యాలయమునకు లేక ఇట్టిదేమరేదైన విద్యాలయమునకు గాని మూడు సంవత్సరముల కొరకు పంపుట.

(౫) నెలకు ముప్పదిరూపాయల జీతముతో నొక యువకుని నియమించి తన్మూలమున నిజాము రాష్ట్రమునందు పౌరస్వత్వములను గూర్చి ప్రబోధము కల్గించు ఏర్పాటులు చేయుట.

లోకమాన్యుని స్మారకనిధికి దానమొసగిన దేశీయులు తమ అభిప్రాయముల వెలుప ప్రార్థితులు. ౧ అగస్టు ౧౯౩౫ నాడు లోకమాన్యుని పుణ్యదిన సభ జరుగును. ఆనాడు నిధి విషయమున తీర్మానించుటకై యొక ఉపసంఘము ఏర్పడును. ఈలోగా తగిన ద్రవ్యసహాయము నిధికిచేయు ఇతరదాతలు కూడ ఉపసంఘ నిర్మాణమును గురించి సమ్మతి (Note) ఇచ్చుటకు అధికారము కలిగి యుందురు.

ఈ నిధిలో అసలును వడ్డియు చేరి మొత్తము ౧౧౪౫౨-౭-౫ (పదునొకండువేల నాల్గువందల ఏబదిరెండు రూపాయల ఏడణాల ఐదు పైసలు) నిలువయున్నవి.

గౌలిగూడెము { వామన రామచంద్ర నాయకు
౨౫-౭-౧౯౩౫ { తిలకు స్మారకనిధి కమిటీ కార్యదర్శి

లోకమాన్య తిలకుగారి పుణ్య దినము

౧ ఆగష్టు ౧౯౩౫ (సోమవారము) ౨౮-౧౦-౧౩౪౪ ఫసలీ తారీఖున, సాయంత్రము ౬ గంటలవేళ, వివేకవర్ధనీ నాటకశాలలో లోకమాన్యుని ౧౫ వ పుణ్యదినసభ దేశభక్త వామన నాయకుగారి అధ్యక్షతతో సమావేశమగును. ఆసందర్భమున లోకమాన్యుని జీవితమును గూర్చి యుపన్యాసములు జరుగును.

అందరును దయచేయ ప్రార్థన
తిలక్ స్మారకనిధి సంఘము.

బాలికల ఉన్నత పాఠశాల ఆదివారపు సభలు

ప్రతిఆదివారము సాయంకాలము 3 1/2 గంటలకు బాలికల ఉన్నత పాఠశాలయందు సభలుజరుగ ఏర్పాటు చేసియున్నాము. ఈ సభలు అలంకరించుటకుగాను విదుషీమణులు విచ్చేసి మాకన్నివిధముల సహాయపడుచు మమ్ము ప్రోత్సాహపరచవలెనని ప్రార్థన.

ఇట్లు
సుమం విమలాదేవి కార్యదర్శిని,
బాలికల సారస్వత సంఘము

శకికిమించిన యోశలుగల నటకులు

నందరాజు రాఘవేంద్రరావు

శ్రీహిందూ యువజన సంఘమువారు రయిల్వే యూనియన్ వారిసహాయార్థము "మధుసేవ" యను నాటకమును ౨౦వ తారీఖున జయప్రదముగ ప్రదర్శించి వారికృతజ్ఞతకు పాత్రులైరి. మొత్తముపైన వీరి ప్రదర్శన ముత్సాహ భరితముగనున్నను తమకుతగని బిరుదములను దవిలించుకొని, నలువురలో తమ పేరులను ప్రకటించుకొనుట, రసికులగు తమకెంతయు హాస్యభాజనముగ బోలుచున్నది.

1. "రంగభూషణ" రాధాకృష్ణమూర్తిగారు. వీరికీబిరుదమును నేసమయమున నెవరిచే నొసగబడినదియో విమర్శ్యాంశము.

2. "నటకంఠీరవ" యను బిరుదమును గోవిందరాజుగారు ఎట సంపాదించినది? ఎవరొసగియున్నది విమర్శ్యాంశము.

3. "గానలోల" రాజన్నగారు వీరు తమ సంగీత సారస్వత మెన్నికడల ప్రదర్శించి, యీ బిరుదమందిరో యన నది ముఖ్యాంశము.

4. "గానవిశారద" రామన్నగారు వీరి సంగీత మాధుర్య మెంతవఱకు నన్నెక్కినదియో దుహూహ్యాము. మొత్తమునకు ౨౦గ మెక్కినది.

5. "హాస్య విశారద" వెంకయ్యగారు నింగిరెడ్డునకు బాంతవలె యీ బిరుదమును దవిలించుకొనిన యీ నటకాగ్రేసరు డెంతవరకా విద్యయం దారితేరినవాడు? అనునవి యీ విమర్శనమునకు ముఖ్య సూత్రములుగ నెగడుచున్నవి.

ఏవియో యొక రెండు పద్యములను పాటలను కూనరాగపు సంగతులచే భావమొకవంకకును, అన్వయము వేరొక వంకకును బరువులెత్తుచుండ వాలెవీడితునివలె వికారముల నలుపుచు రసాభాసమగు నాపద్యముల నెట్టెటులో శవమును స్మశానమున కడ్పినటుల ముగించెడు నీనటకులీబిరుదముల కెంత మాత్ర మర్హులో తామే యోజించుకొందురుగాక. తమ ప్రాగల్భ్యము వెల్లడిసేసికొనుటకును తమకు తామే సంతసించుకొనుటకొఱకును యొరులొసంగకున్నను దవిలించుకొనుటకనటకులకున్న సామర్థ్యమెంతయో వెల్లడించిన కృతార్థులమగుదుము.

ఉ. నాటక మెట్టులుండవలె?
నాయకు డెవ్వడు? తద్గుణంబు లే
పాటివి? దానరాదగిన
పాత్రము లెయ్యవి? యే రసంబు లే
చోట రుచించు? నెటుకథ
సూచన గావలె? మాట పొంక మే
లాపిది యుండగాదగు ద
లంపక నడీన యూట యాటయే?

యని ప్రభాకరామాత్యుడు పలికిన మాటలు బిగడాంచితులగు మా నటశిఖామణులు సవిమర్శకముగ నిలకించి యొక పాఠముగ గ్రహింతురు గాక. స్వచ్ఛమగు నాంధ్రమున నపశబ్దములులేక యుచ్చరింపగలశక్తి యీ నటకులెవ్వరికైనగలదా? ఇట్టివారలింత లాఘవమైన బిరుదములను దవిలించుకొనుట తమ గౌరవమును గోలుపోవుటకొఱకు మాత్రమేగాక బిరుదములకుగల గౌరవమునకూడ సామూలముగ నశింపజేయుటయే కద. గాన దయయుంచి ఈ నటకులిక ముందిట్టి యనుచిత కార్యములకు గడంగి ఆంధ్రనటకలోకమునంతటిని యగౌరవ పరపకుందురని కేల్మోగిచి ప్రార్థించుచున్నాను. కొన్నిమాసముల క్రితమున చిత్రకళా విశారదుడగు తలిశెట్టి రామారావుగారు భారతియందు నటకులకు బిరుదములొసంగ సూచన" యను శీర్షిక క్రింద స్వాభావికమగు నొక చిత్రమును చిత్రించియుండిరి. మా నటకులొక్కపరి దానిదిలకించిన యొరులొసంగని యీ బిరుదముల దవిలించుకొనిన మితిమీరిన తమ తెలివికి తామే సంతసించుటయేగాక సిగ్గుపడెదరనికూడా హెచ్చరించుచున్నాను.

యుక్తాయుక్తముల విచారింపక పాత్రాపాత్రముల విచక్షింపని యొహలకు బిరుదము లొసంగుటయందును తమకుదాము దవిలించుకొనుటయందును ఆంధ్రులు దక్షులనునిందల కిదివరకే యాంధ్రలోకము పాల్పడియున్నను మఱమింకను గ్రహింపకయుండుట దురదృష్టము. అదియునుగాక యొరులొసంగక తమకుదామే దవిలించుకొనుటేటి రసికత్వము. నయవిశారదులగు హిందూయువజన సంఘనటకులకే యీ విమర్శనపై పునర్విమర్శనకు బాధ్యతనుంచి విరమించుచున్నాను.

రసికులగు తమ కింతకంటె తెలుపవలసినదేమి.

హైదరాబాదు స్వదేశీ వస్త్రప్రచారకసంఘము

ఆర్. యస్. నాయక్ యం. ఏ. బారిస్టరుగారి అధ్యక్షత క్రింద జూలై 16 వ తేదీ శనివారము సాయంత్రము సికిందరాబాదు చెన్నబజారునందున్న పైసంఘ కార్యదర్శిగారి గృహమున పైసంఘ యాజమాన్య సంఘమువారు చేసిన సభయందీ క్రింది పరిష్కారములు చేయబడెను.

1. ఈ సంఘమువారు చేయుపని ప్రస్తుతము బ్రిటిషు ఇండియాలో జరుగుచున్న విదేశీవస్త్ర బహిష్కారముతో సమానార్థమగుట కవకాశమున్నది గనుక అట్టివంటి అర్థమగుట కవకాశము లేకుండ పనిచ్చేయుట.

2. ప్రజలను యీసంఘ సభ్యులుగా చేరుమని ప్రార్థించుట.

3. యాజమాన్య సంఘమువారిచే 30 వ తేదీ జరుపనున్న సభయందు కార్యదర్శిగారు సంఘ నిబంధనలు వ్రాసి హాజరుపెట్టుట.

సర్ అక్బర్ హైదరీగారు మదరాసు వేంచేయనుండుట

మదరాసునగరపరిపాలనా సంఘమువారు పురజనుల తరపున ఆగస్టు 3 వ తేదీన సర్ అక్బర్ హైదరీగారికి విన్నపము సమర్పింప నిశ్చయించిరి.

కాకతీయ సంచిక

రాజమహేంద్రవరాంధ్రేతిహాస పరిశోధకమండలివారు గత ఏప్రిల్ నెలలో హనుమకొండలో కాకతీయోత్సవము జరిపిన సంగతియు వారు తత్ఫలితముగ కాకతీయసంచికను ప్రకటించుదురను విషయమును సువిదితములే. ఇటీవల మండలికార్యనిర్వాహకవర్గము వారొనర్చిన తీర్మానము ననుసరించి యీ నెలాఖరులోగా సంచికాముద్రణ మారంభింపబడును. ఇంతవరకును సంపాదకీయవ్యాసమును శ్రీయుత శేషాద్రిరమణకవులు, గొర్తి వెంకటరావుగారు, మేడేపల్లి వెంకటరమణాచార్యులుగారు, రుద్రరాజునరసింహరాజుగారు, అంబటి సుబ్బరాయ చెట్టిగారు, డాక్టరు శేషగిరిరావుగారు మున్నగువారల వ్యాసములు ముద్రణమునకు సిద్ధముగనున్నవి. డాక్టరు నారాయణరావుగారు, కవిరాజ నాగేంద్రరాజుగారు సురవరప్రతాపరెడ్డిగారు. లేనుమళ్ళఅమ్మతరావుగారు మున్నగువారల వ్యాసములు త్వరలో రానైయున్నవి. సంచికను శీఘ్రముగ ప్రకటించుట కేర్పాటులు చేయబడియున్నవి. గాన వ్యాసకర్తలు తమవ్యాసములను సకాలమున సంపాదకుని కందచేసినచో ముద్రణాకార్యమున కెక్కుడు సౌకర్యము గల్గును. విద్వాంసులును పరిశోధకులు నసేమలీకార్యమున మండలివారికి తోడ్పడుదురని మావిశ్వాసము.

యం. రామారావు
సంపాదకుడు.

పల్లెటూరి ప్రజల నివేదనము

చన్నూరు

(ఒక విలేఖరి)

ఈ గ్రామము జనగామ తాలూకా నల్లగొండ జిల్లాలో చేరినది. యిది తాలూకా గ్రామమునుండి సుమారు (౨౦) మైళ్ల దూరమున నున్నది. ఇచ్చట జనసంఖ్య (౧౫౦౦) గృహ సంఖ్య (౩౦౦)

ప్రభుత్వ పాఠశాల

విద్యా పోషకులగు శ్రీనిజాం ప్రభుత్వమువారు ఇచ్చటి ప్రజలపై కరుణించి బాలుర నిమిత్తమొక మొదటి తరగతి ప్రాథమిక పాఠశాల పదునైదు సంవత్సరములకు పూర్వమే స్థాపించియున్నారు. ఇచటి జనులలో విద్య నభ్యసించు సౌకర్యమును పయోగించువారు చాల తక్కువ అయినను పాఠశాలయందు విద్యాబోధనా బద్ధకంకణులగు జనాబు మ॥ హుసేన్ సా॥ గారు ప్రధానోపాధ్యాయులుగా నుండుటచే ఇంతవరకు సంవత్సరము సైతము తరగతిని ముగించిన విద్యార్థులు మాధ్యమికి విద్యాభ్యాసమునకై పోవుచుండిరి.

దొంగతనము

ఈ గ్రామ పాఠశాల ద్వితీయోపాధ్యాయులగు ఎస్. వెంకటప్పయ్యగారు ప్రస్తుతము నందు [illegible] అక్కిరెడ్డిగారి సాహుకారి [illegible] ములో నివసించుచున్నారు. తా॥ ౧౫-౧౨-౪౧ ఫ॥ తేదిన ఉదయము ౧౦ ఘంటలకు ఆ గృహములో ఉంచబడిన [illegible] పై పన్నను చేసి ధరించియున్న [illegible] పట్టుంచు [illegible] భోజనానంతరము [illegible] [illegible] పరచుటకు [illegible] లేకుండెను. ఆ పైకి గృహముల [illegible] తప్ప [illegible] లేకుండెను. ఇట్టి సంగతి [illegible] [illegible] [illegible] విచారణ [illegible] చాలా [illegible] జరుగుచుండెను. బహుశః ఈ దినము గృహములలో [illegible] [illegible] పగలు [illegible] ఘంటలలో [illegible] [illegible] [illegible] బడిన [illegible] విచారణ [illegible] గృహములను పిలిపించి [illegible] పోలీసు [illegible] [illegible] తా॥ ౨౦-౧౨-౪౧ ఫ॥ తేదిన [illegible] [illegible] తెలియజేసెను. [illegible] అభిమానమును [illegible] [illegible] ప్రయత్నము [illegible] గ్రామమునకు [illegible]

ఓరుగల్లు

(స్వ విలేఖరి)

ఆంధ్రచారిత్ర పరిశోధకమండలి

[illegible] కాకతీయ [illegible] జరిగినపుడు శ్రీయుత [illegible] రావు [illegible] (ఎమ్. ఏ. ఎల్. టి.) అధ్యక్షక్రింద స్థాపింపబడినది. [illegible] కార్యదర్శిగను. [illegible] శ్రీ గారు సహాయకార్యదర్శి [illegible] [illegible] (ఎం. ఏ. ఎల్. టి.) [illegible] శ్రీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ముఖ్యోద్దేశము.

భువనగిరి

(ఒక విలేఖరి)

గ్రంథాలయము

ఇచట విజ్ఞానాంధ్ర భాషానిలయమను యొక గ్రంథాలయము కలదు. యిది చాలాకాలమునుండి స్థానికులగు [illegible] చార్లగారిచే పోషింపబడుచున్నది. దీనికిందరో [illegible] కలదుకాని సరిగా నిచ్చువారరు. యొక కార్యనిర్వాహకవర్గము కలదుకాని సభ్యులెవ్వరును సభకు వచ్చుట లేదు. దీనియధ్యక్షులనివాస మీగ్రామము కాదు. [illegible] స్థానికుల నిర్ణయమేయని తెలిసెను. మొన్నటివరకును రా॥ వెంకట్రావు పంతులుగారు దీనికి కార్యదర్శిగానుండిరి కాని వారీగ్రామపు నివాసము మానుటచే, ప్రస్తుతమెవరును కార్యదర్శిగా లేరు. గ్రంథాలయము మూయబడియున్నది. ఆచారిగారొక్కరే సహాయములేక విచారము నను న్నారు. యిచట మనవారి ధన్యాయువారు తెందరో గలరు. విద్యావంతులుగను. ధనవంతులగు వైశ్యులుగలరు. మంచి వాక్చాతురులగు యితరులును తెందరో గలరు. కాని వీరిప్రోత్సాహపరచుటకు పెద్దలెవరును బయలుపడకుండుట కడువిచారము! నన్ను క్షమించిన యీకర్తవ్యము న్యాయవాదులదన్నియు నిరాఘాటముగా చెప్పగలను!

ఈగ్రామము అంధ్రోద్యమున కెంతయో సహాయపడినది. పరిషత్సభలకు కలదు [illegible] యిచటి గ్రంథాలయమున్నీట యిట్లుండుట [illegible] సిగ్గుచేటు కాన పోనియులేనట్టి దీనికిట్లు భోగ [illegible] త్వరలో సాయపడెదరని నమ్ముచున్నాను

కాలమాన నివేదిక

౧౩౫౧ ఫ ౧౦ మహారేవముకు౦డి ౧౬ తేదివరకు.

వర్షము

ఈ వారము [illegible] వర్షము కురియుచునే యుండెను. 12 జిల్లాలలో సామాన్య వర్షముపడెను కాని వరంగల్లు, ఆదిలాబాద్, కరీమ్‌నగర్ జిల్లాలలో ఘోరవృష్టి కురిసెను.

[illegible] 9 55, [illegible] 7 5[illegible], [illegible], 7.17 (ఆదిలాబాద్); [illegible] 9.24, [illegible] 8.57, హుజూరాబాద్ 7.43 (కరీమ్‌నగర్); [illegible] 6.[illegible], ములుగు 6 38 (వరంగల్లు) [illegible] 8 81, (నాందేడు); హింగోలి 6.[illegible] (పర్భణి) [illegible] 6.22 వర్షము కురిసెను.

పైరులు

[illegible] పంట బీదరు, మెదకు, నిజామాబాద్ [illegible] [illegible] [illegible] నిజామాబాద్, [illegible] కరీమ్‌నగరు జిల్లాలయందు కొన్నిచోట్ల తీవ్రవర్షము కురియుటవలన ఈ పైరు [illegible].

ఈ పైరు అన్ని చోట్లను [illegible] [illegible] బీదర్, నిజామాబాదు, [illegible], ఆదిలాబాదు జిల్లాలయందు కొన్నిచోట్ల కలుపు తీయుటకూడ ప్రారంభించినారు. [illegible] ఈ పైరు దోమతాకి [illegible] నది. మహబూబ్‌నగరు, నల్లగొండలోని కొన్ని భాగములయందు [illegible] పైరు వేయుట ప్రారంభించినారు. [illegible] మెదకు, నల్గొండ, నిజామాబాదు, ఆదిలాబాదు జిల్లాలయందు సాగు జేయబడుచున్నది. గుల్బర్గా, [illegible] పైరువేయుటకై భూము[illegible] సిద్ధపరచినారు.

పశుగ్రాసము

గుల్బర్గా, ఉస్మానాబాదులలో కొన్ని తావులయందు త్రాగుటకు నీరు కావలసినంత దొరకుటలేదు. నల్లగొండ జిల్లాలో కొన్ని చోట్లయందు పశువులకు వలసినంత గ్రాసములేదు. రాయచూరులో కొన్నిచోట్ల వలసినంత నీరును, గ్రాసమును దొరకుటలేదు. ఔరంగాబాద్, బీడ్, ఉస్మానాబాద్, బీదర్, మెదకు, మహబూబ్‌నగరు, నల్లగొండ, నిజామాబాద్, వరంగల్ జిల్లాలయందు కొన్నిచోట్ల పశువుల వ్యాధులు ప్రబలుచున్నవి.

ధాన్యము

హాలీ రూపాయికి బియ్యము ౭½ గోధుమలు ౯॥, జొన్నలు ౧౫ శేర్ల చొప్పున చిల్లరగా అమ్ముచున్నారు గోధుమలు మాత్రము కొంచెము చౌకయినవి. గత సంవత్సరము ఈ వారములో బియ్యము హాలీరూపాయి ౧కి ౬¼, గోధుమలు ౮, జొన్నలు ౨౧॥ శేర్ల చొప్పున అమ్ముచుండెడివారు.

ఈశ్వరదాసు హత్యాకేసు

మహమ్మదీయునికి యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్ష

ఫ 0-2-9 కొరకు ఈశ్వరదాసు అను మాంసవిక్రేతను మహమ్మదీయుడగు వాజీదాలీ చంపెను. ఈ కేసు విచారణకు రాగా వాజీదాలీ యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్ష విధింపబడెను. తురక ఈశ్వరదాసు మీద అకస్మాత్తుగా పడినందువలన నతడు అప్పుడే మరణించెను.

[illegible] గారు ప్రభుత్వమువారి ఉత్తరువు నుల్లఘించుట

శ్రీయుత [illegible] గారు శాసనోల్లంఘనము [illegible] శిక్ష ననుభవించివచ్చిన తరువాత 15 రోజులలో [illegible] వెడలిపోవలెనని ఎమర్జెన్సీ పవర్సు ఆర్డినెన్సు 4 (1) క్రింద ఉత్తరువు చేయబడెను. ఈ ఉత్తరువు నుల్లఘించినందులకు [illegible] గారు అరెస్టు చేయబడిరి. అరెస్టుకు జరుగుటకు పూర్వము [illegible] గారు జిల్లామేజిస్ట్రేటు కొక దీర్ఘమగు లేఖ వ్రాయుచు, ఉత్తరువు నుల్లఘించు నుద్దేశ్యము తెలియజేసెను.

డాక్టరు అన్సారీగారు ఇంగ్లాండుకు వెళ్లదలచుట

ఆగష్టు 7 వ తేదిని బయలుదేరెదరు

డాక్టరు ఎం. ఎ. అన్సారీగారు ఆగష్టునెల 7 వ తేదిని బొంబాయినుండి యింగ్లాండుకు బయలుదేరెదరు. ఆగష్టునెల మొదటి తేదిని ఢిల్లీనుండి బయలుదేరెదరు. గాంధి మహాత్ముని సందర్శించెదరు. 7 వ తేదిలో గాంధీగారిని సందర్శించుటకు అనుమతి నియ్యవలెనని అన్సారీగారు దొరతనమువారికి వ్రాసిరి.

అన్సారీగారు నిన్నరాత్రి మసూరీకి వెళ్లిరి. అచట నాలుగురోజులు విశ్రమించెదరు.

అన్సారీగారు జవహరిలాలుగారిని ముస్సోరీలో పరీక్షించుట

డాక్టరు అన్సారీగారు డేరాడూనుకు బయలుదేరిరి. అచ్చట పండిత జవహరిలాలు నెహ్రూగారి శరీరస్థితిని పరీక్షించెదరని తెలిసినది.

దాస్యనిషేధము

మాసమకాలిక ఆంగ్లదిన పత్రికయగు బుల్లెటిన్‌పై శీర్షికక్రిందట యొక అమూల్య సంపాదకీయవ్యాసము వ్రాసినది. వెట్టిపద్ధతిని నిర్మూలించుటకు కృషిచేయు మాదేశీయ సోదరుల కీవ్యాసము మిగుల యుపయోగకరముగను, ప్రోత్సాహకరముగను నుండగలదు.

ఆర్థికవిచారణార్థమై ప్రత్యేకముగా నియమింపబడిన అధికారిగారు తమ సంక్షేపాభిప్రాయమునందు "దాస్యస్వరూపముల" అను శబ్దము నుపయోగించినారు. అట్టిశబ్దమువలన మనరాష్ట్రములోని జిల్లాలయందు దాసులవ్యాపారము లేకున్నను దానికి నామమాత్రము భేదముగాగల దాస్యత్వము ఆచరణయందున్నదనియే తేటతెల్లము కావలయును. భగేలాపద్ధతి, (జీతగాండ్ర పద్ధతి) మరియు వెట్టిపని యీ రెండును మనప్రతిష్ఠకు కళంకము తెచ్చుచున్నవి. కాన వానిని సాధ్యమైనంతత్వరగా రూపుమాపుట అత్యంతావశ్యకము. భగేలాపద్ధతియొక్క బాధకర స్వరూపము ప్రభుత్వమువారి దృష్టినుండి తప్పిపోవుటనో, లేక దాని నిజస్వభావము అనుభవమునకు రాకయుండుటయో, జరిగియుండవలయును. అందుచేత ఈ దురాచారమును వేరంట విధాన మెద్దియును తూడ్చివేయజాలదని మేము సవినయముగా విన్నవించుచున్నాము. ఈ భగేలాపద్ధతితో లాభముపొందువారు దాని భీభత్సములను ప్రభుత్వాధికారులకు కన్పడనీయకుండ గప్పియుంచుట స్వభావసిద్ధము. కావున శ్రీయుత యస్. కె. అయ్యంగారు, యెంతకష్టపడి విచారణసల్పినను దానినిజమైన స్థితిని విచారించిన దానికన్న యెక్కుడు విషమముగా నుండియుండునని మేమభిప్రాయపడుచున్నాము. భగేలాలు కొంత ప్రతిఫల మొసంగబడుచున్నారు. అనేపమున ఖానూనుద్వారా దానిని నిరోధించుపద్ధతి కష్టసాధ్యమే కాని జీతగాండ్రలో, (భగేలాలు, తమ సామాన్య మానవహక్కులను గుర్తించి, అధికారులవద్దికి షికాయతుల నంపుకొనునంతటి ప్రబోధము తెనంతటతానే కలుగునని తలంచుట మిగుల పొరపాటు. ఏదేశమందే కాలమునందైనను పైకెంతటి నిరుపద్రవకరముగ కనిపించుచున్నను, కేవలము దాసుల ప్రాతినిధ్యము వలననే నిర్మూలింపబడియుండలేదు. ప్రజాసేవకులు మార్గము చూపవలసివచ్చినది ప్రభుత్వమువారికి సహకార మొసర్పవలసివచ్చినది. ప్రతిపంఘమునకుకూడ జీతగాండ్రతో వ్యక్తిపరముగా కలుసుకొనగల అధికారిని యొకని నియమించవలయును. యజమానులు, జీతగాండ్ర కిచ్చుగాసము అప్పు, మిత్తిరేటు మొదలగు వివరములను దెలుపు రిజిష్టరీ యొకటి పెట్టించుటకు నిర్బంధించు యధికారములు కూడా అతనికి కలిగియుండవలయును. ఈపద్ధతివలన యజమానుల పై నున్నట్టి అధికారములు తగ్గుటయేగాక జీతగాండ్రనుకూడ తమకు ఒడంబడిక చేసుకొని వున్నదను సంగతిని తెలుసుకొనగలరని మావిశ్వాసము.

వెట్టిపద్ధతి దీనికన్న యెక్కువవిపరీత స్వభావముగలది. అది రెండుస్వరూపములను కలిగియున్నది. ఒకదానిక్రిందట పెద్దజమీందారులు వెట్టిపనిచేయు కుటుంబములను పోషించుచున్నారు. రెండవదాని క్రిందట ప్రభుత్వాధికారులు వెట్టిపనిని గైకొనుచున్నారు. ప్రశంసార్హముగు ఉత్సాహపట్టుదలతో పనిచేసిన శ్రీయుత అయ్యంగారు మొదటిదానిని మాత్రము విచారించి రెండవదానిని మరుగుపరచుట విచిత్రముగా వున్నది. మొదటిదెంత బాధకరమో రెండవ్వదికూడా నంతయే! సత్యమునకు రెండవదే మొదటిదానికన్న యెక్కువదుర్భరము. ఏలనన్నది ఇతరులకు పనిచేయు వెట్టికూలివాడు, మిగుల స్వల్పమైనను కొంతకూలిమైనను ప్రతిఫలముగా తప్పక పొందకలుగుచున్నాడు. కాని ప్రభుత్వోద్యోగులకు వెట్టిచేయువాడు మన అయ్యంగారు వచించినట్లుగా "నిర్బంధోచితసేవను మాత్రముచేసి సంతృప్తిపడవలసియున్నది. మీదుగా మొదటిపద్ధతిని నిషేధించు ఖానూనెద్దియునులేదు. రెండవదానిని నిషేధించు చట్టము ప్రబలవత్తరములైన విగలవు. మహాఘనతవహించిన మనప్రభువుగారు, వారిస్వభావికమగు ఉదారహృదయముతో, యెటి పరిస్థితులక్రిందనైనను ప్రతిఫలమొసంగి వెట్టిని గైకొనవలయునో పదిసంవత్సరముల క్రిందటనే నిర్ణయించినారు. అనుకూలవిచారణ పిమ్మట చేసిన యీనియమములు ఆచరణలో పెట్టబడకపోవుట బీదవారిపాలిటి దురదృష్టము. రాజుగారి ఆజ్ఞలయొక్క యీ ప్రత్యక్షోల్లంఘనము మిగుల నింద్యమైనది, గర్హింపదగినది. ఏలన ప్రభువుగారి ఆజ్ఞలను శిరసావహించి దివారాత్రములు పట్టుదలతోను, ఉత్సాహముతోను పనిచేయవలసిన అధికారులే దీనిని యుల్లంఘించిరి. జీతగాండ్రుకు వెట్టిపనివాండ్రును తమసహాయము తామేచేసుకొనుటకు మిగుల నస్సహాయ స్థితియందున్నారు. వారలషికాయతు నిశ్చయముగా స్థానికాధికారులకు అందినది. మా స్థానిక దేశభాషా పత్రికలయందొకదానిలో ప్రకటింపబడినవి. కాని శ్రీయుత అయ్యంగారు ధైర్యముగా వక్కాణించినట్లు ఇంతవరకుకూడా గ్రామములవారికెట్టి సహాయమందలేదు. బలవంతులకు బలహీనులచమటను వదలదీయు అధికారము నిచ్చు ఈ రెండు పద్ధతులను అంతమొందించుటకు ప్రార్థనలో ప్రయత్నమొసర్పవలయునని మేము సవినయముగా ప్రార్థించుచున్నాము. మహాఘనత వహించినవారి ఫర్మానాను ఆచరణలోకి తెచ్చుట యొక్కవలసియున్నము.

ఈ దొంగ శ్రీనివాసరావెవరు?

శ్రీ గోల్కొండపత్రికాధిపతులు ప్రకటించిన బి. శ్రీనివాసరావుగారూ తమరు నాపేర వ్రాయబడిన వ్యాసమునకు జవాబును వ్రాయలేక,తమసంపూర్ణమగు ఆదరమును తెలుపలేరు. వ్యాసము, పేరు దాచుకొని వ్రాయుటయు, తిరిగి వానిని దానికి ప్రత్యుత్తరము వ్రాయకుండుటయు వ్యాసకర్త లక్షణముకాదు. ఘోషా స్త్రీ శరీరమువలె పేరు దాచుకొనువారలు వ్యాసములు వ్రాయుటయే పొరపాటు. పౌరుషమున్న యెడల నేనే యొకరను పేరుగల వారలు వ్రాసినవని తెలిపి తమ తెలివితేటలను కవితాశక్తిని జూపి, నాగ్రంథము విమర్శింపవచ్చిన తమకు నేను సమాధానముం జెప్పగలను. వ్యాసమునకు జవాబు వ్రాయక పేరును తెలుపకుండుటకంటె పౌరుషహీనతయు! నీచమునులేదు లేక నేను పొరపాటున వ్రాసినవని బుద్ధిగల్గి యబద్ధములు వ్రాయుట తప్పని తెలిసి యూరకొంటిరో తెలియుటలేదు. మరియు నిట్టితప్పుడు వ్రాతలు వ్రాయవద్దని యెవ్వరైనను చెప్పువారా! ఏకారణమైనను దయయుంచి సంపూర్ణమగు తమపైవిలాసముం దెలిపి నన్ను నుపేత ద్విరుక్తయునిరీక్షకులైనవారిని ధన్యులనుజేయుదురని నమ్ముచున్నాను.

దివ్యచిత్తమునకు సేవకను
కొమ్మూరి బాలబ్రహ్మానందము

విల్లింగ్డను శిలావిగ్రహముపైని అవుపేడ పూయుట

మదరాసులో జిముఖానా కద్దనున్న విల్లింగ్డను శిలావిగ్రహముపైని కోయంబత్తూరు వాస్తవ్యులును కాంగ్రెసు వాలంటీరులునునగు ఆర్గురి వహాబు, బి. వి. సుందరరావుగార్లు అవుపేడ పూసిరని వారి నిద్దరిని ౨౦౨జ తేదినాడు అరెస్టుచేసి పోలీసు కమీషనరు కొత్వాలయమునకంపిరి.



అన్నిటికంటె పురాతన దుకాణము

స్థాపితము 1891

క్రింది సామానులు కొనుటకు మొదలు మా దుకాణమునకు దయచేసి సామానులు పరిశీలించుడు. మావద్ద అన్ని విధములగు హార్మోనియములు, గ్రామఫోనులు, సరియైన ధరలకు అమ్మబడును. ప్రతిభాషయొక్క నూతన రికార్డుల స్టాకు వచ్చియున్నది. ప్రశస్తమగు కృష్ణాఫ్లూటు హార్మోనియము రిజిస్టరు నం (80) బదు కొఱకు విచారించుడు. పై సామానుల రిపేరీలు కూడా ఇచ్చట చేయబడును.

కాళిదాసు బి. పురోహిత్
ఆథరీజ్డు డీలర్ ది గ్రామఫోను కంపెనీ లిమిటెడు
సోల్ ఏజంట్సు కృష్ణాఫ్లూటు హార్మోనియం
రసిడెన్సీ మేన్ గేటు హైదరాబాదు దక్కన్

స్వదేశీ స్టేషనరీ కావలయునా

అన్నిరకముల స్వదేశీ కాగితములు ... ఇండియా పెన్సిళ్లు, క్రింటెంగు ఇంకులు, ... పాకులో నుండును, వ్యాపారములకు ... అచ్చొత్తించి యిచ్చెదము. ... జిల్లాలనుండి ... విచారించెదము ... ఇంగ్లీషులో ...

ది దక్కన్ కామర్షియల్ అండ్ కో
(మద్రాసు పెన్సిళ్లకు ఏజంట్లు)
గౌలిగూడ, హైదరాబాదు.

కొలంబియన్ ప్రెస్

మావద్ద కొలంబియన్ ప్రెస్ విక్రయమునకు సిద్ధముగానున్నది. మంచి స్థితిలో నున్నది. చిన్నముద్రాక్షరాల కుపయోగపడును. వెలయున్నగు వివరములకై దిగువ వారికి వ్రాయుడు.

మేనేజరు
గోల్కొండప్రెస్
౧౯౦౯ తూర్పుబజారు
హైదరాబాదు

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చు

సౌఖ్యము కలిగించును

ఒక బుడ్డి వెల ౧ రూపాయి

పోస్టు ఖర్చులు ౯ అణాలు

ఎల్ల చోట్లలందును దొరకును

K. T. DONGRE & Co,
GIRIGAUM, BOMBAY

హిందువుల పండుగలు

(గ్రంథకర్త)
సురవరము ప్రతాపరెడ్డిగారు బి. ఏ బి. ఎల్

౩౨౦ పుటలు ౬ చిత్రపటములు

జగద్విఖ్యాతి పండితులగు డాక్టర్ సర్. యస్. రాధాకృష్ణగారు మెచ్చుకొని యుపోద్ఘాతము వ్రాసియున్నారు

వెల ౧-౮-౦

మేనేజర్, గోలకొండ పత్రికా కార్యాలయము తూర్పుబజారు హైదరాబాదు

నకిలు మందులను చూచి మోసపోకుడు

అమృతాంజన, డిపోవారి

తామర తైలము

రాజారాణి గుర్తుగల తామర తైలము క్రిమినాశకము లగు చాల మంచి మందులతో తయారుచేయబడి ౨౦ సం॥ నుండి ప్రఖ్యాతి గాంచినది. పెక్కెండ్లనుండియున్న తామర, తీట, పనగజ్జి, కోళి, పొడలు మొదలగువానిని రెండేపూటలతో విమ్మాలనుచేసి చర్మమును స్వచ్ఛపరచును దీనిని చర్మముపై రాచిన మంట యుండదు, చర్మము నలుపెక్కదు, పుండుపడదు.

డబ్బి ౦-౬-౦ పోస్టుఖర్చులు ప్రత్యేకము. ౧ డజ ౩-౮-౦

బొంబాయి అమృతాంజనడిపో మద్రాసు

REG No N 45 RegNo.M.2185

గోలకొండ పత్రిక
తూర్పుబజారు హైదరాబాదు దక్కన్
సంవత్సరము చందా
రూ. ౭-౦-౦
అర్ధ ,, ౩-౮-౦
విడి పత్రిక ౦-౧-౪

STAMP